

మా వాళ్లను వేధిస్తున్నారు..
పీఎం దృష్టికి తీసుకువెళ్తా

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



అలా చేస్తే
అసెంబ్లీ రద్దుకు రెడీ

సంపుటి : 03 సంచిక : 135 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుదవారం 25-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఆ రోజే అఖండ గోదావరి
# ప్రాజెక్టుకు శంకుస్థాపన
### 8 వేల మందికి పైగా ఉపాధి అవకాశం

ఏపీలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.

ఈ తరుణంలో రూ.94.44 కోట్లతో చేపట్టే అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ నెల(జూన్) 26న ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేస్తారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు.



ఏపీలోకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కేంద్రం ద్వారా దాదాపు రూ.375 కోట్ల పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలు మంజూరు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. మిగతా 2లో

## అందుకోసమే ఆర్ కృష్ణయ్య మద్దతు కోరడానికి వచ్చా



విద్యానగర్ నివాసంలో ఆర్. కృష్ణయ్యతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భేటీ అయ్యారు.

బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారు..
ఫైట్ చేస్తున్నారని కొనియాడారు.

విద్యానగర్ నివాసంలో ఆర్. కృష్ణయ్యతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భేటీ అయ్యారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీల కోసం కవిత ముందుకొచ్చి మాట్లాడుతున్నారు.. ఫైట్ చేస్తున్నారని కొనియాడారు. బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు ఆమెకు మద్దతు ఇవ్వాలని కోరారు. మిగతా 2లో

## ఎక్కడ టెస్ట్ చేపించిన
# అది ఫేక్ వీడియోనే...
### జగన్ ను జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారు

సత్తెనపల్లి ప్రమాదంలో సింగయ్య మృతి, జగన్‌పై కేసు నమోదు

జగన్‌ను ఏ2గా చేర్చిన పోలీసులు

కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందన్న రోజా



మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ సత్తెనపల్లి పర్యటనలో జరిగిన ప్రమాదంలో సింగయ్య మృతి రాష్ట్రంలో సంచలనంగా మారింది.నాలుగు రోజుల కిందట మిగతా 2లో

## యుద్ధం పెరిగితే.. భారతీయ కార్మికులపై ప్రభావం పడుతుంది



- గత కొంత కాలంగా ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ జూన్ నాటికి తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.
- దీంతో ఇరు దేశాలు ఒకరిపై మరొకరు భీకర దాడులు చేసుకుంటున్నారు.
- జూన్ 13న ఇజ్రాయెల్ ఇరాన్‌లోని అణు సౌకర్యాలు, సైనిక స్థావరాలపై గాలి దాడులు ప్రారంభించింది

గత కొంత కాలంగా ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న సంఘర్షణ జూన్ నాటికి తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దీంతో ఇరు దేశాలు ఒకరిపై మిగతా 2లో

అధికారులు, మంత్రుల కమిటీ నియమించి చర్చిద్దాం
ఆ తరువాత ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం
స్థానిక ఎన్నికల నిర్వహణ.. కోర్టు కేసులపైనా
ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్‌కు ఆమోదం!
బాగ్ లింగంపల్లి హౌసింగ్ బోర్డు భూములపై నిర్ణయం
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.. పథకాలపై చర్చించే చాన్స్
రైతుభరోసా విజయోత్సవాల నిర్వహణకు నిర్ణయంద

గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్రం తరపున తీసుకోవాల్సిన చర్యలు, అవలంబించాల్సిన విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది.

ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

అసలు బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కేంద్రానికి ఇచ్చే ముందే ఏపీ సర్కారు తెలంగాణతో చర్చించి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిలో వ్యాఖ్యానించి విషయం తెలిసిందే.

గోదావరి, కృష్ణా జలాల వివాదాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చుని మాట్లాడుకుందామని కూడా ఆయన అన్నారు.

జరగనున్న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో బనకచర్ల వ్యవహారంపై కీలకంగా చర్చించనున్నట్లు తెలిసింది.

## బనకచర్లపై
# ఏం చేద్దాం!
### ఇప్పటికే కేంద్రానికి అభ్యంతరాలు తెలిపాం

హైదరాబాద్, : గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో రాష్ట్రం తరపున తీసుకోవాల్సిన చర్యలు, అవలంబించాల్సిన మిగతా 2లో

**స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరగనుంది. ఈ ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి సంబంధించి హైకోర్టులో ఉన్న కేసుల విషయంలోనూ ముందుకెళ్లాలని ఇప్పటికే నిర్ణయించింది.**



## కేసీఆర్ కుటుంబాన్ని రేవంతే రక్షిస్తున్నాడు



- కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.
- కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ఆ రెండు పార్టీలు కలిసి బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. మిగతా 2లో

## అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ సుప్రీం లీడర్ వార్నింగ్..

అమెరికా దాడులను తీవ్రంగా ఖండించిన ఖమేనీ

అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ సుప్రీం లీడర్ తీవ్ర హెచ్చరిక

తమ దేశంలోని అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేయడంపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతా 2లో



## ప్రతీకార చర్యలకు దిగితే ఇరాన్ పరిస్థితి మరింత దుర్భరం అవుతుంది

ఇరాన్ నిర్ణయాన్ని బట్టే అమెరికా కార్యాచరణ ఉంటుందన్న ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రుబియో

ఇరాన్ శాంతిని కోరుకుంటే అందుకు సిద్దమని వెల్లడి

ఇరాన్ అణు కార్యక్రమానికి గట్టి దెబ్బ తగిలేలా అమెరికా 'ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్' పేరుతో భారీ వైమానిక దాడులు చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇన్‌ఫహాన్‌లలో ఉన్న కీలక మిగతా 2లో



## మద్యం కేసులో..
## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నోటీసులు జారీ



- ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరింత ముమ్మరం చేసింది.
- ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది

ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసు దర్యాప్తును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మిగతా 2లో

బాపట్ల జిల్లా ఇంకొల్లులో డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్
తల్లిదండ్రులను, గురువులను దైవంగా భావించాలని విద్యార్థులకు సూచన
దేశ రక్షణలో సైనికుల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడిన మంత్రి
దగ్గుబాటి కుటుంబం మూడు తరాలుగా విద్యాసేవలు అందించడం అభినందనీయమన్న లోకేశ్
నాణ్యమైన విద్యతోనే సమాజంలో మార్పు, పేదరికం నిర్మూలన సాధ్యమని స్పష్టీకరణ

బాగా చదువుకున్న యువత రాజకీయాల్లోకి చురుగ్గా ప్రవేశించి దేశానికి సేవ చేయాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.

బాపట్ల జిల్లా ఇంకొల్లు, గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

విద్య ప్రాముఖ్యతను, గురువులు, తల్లిదండ్రులు, సైనికుల పట్ల గౌరవాన్ని నొక్కి చెప్పారు.

## చదువుకున్న వారు రాజకీయాల్లోకి వచ్చి
# దేశానికి సేవ చేయాలి
### గురువులు దైవసమానులు, తల్లుల త్యాగాలు మరువలేనివి
### విద్యతోనే పేదరికం దూరం



బాగా చదువుకున్న యువత రాజకీయాల్లోకి చురుగ్గా ప్రవేశించి దేశానికి సేవ చేయాలని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా మిగతా 2లో

## దుర్గమ్మ ఆలయాభివృద్ధిలో కీలక మార్పులు



- ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు.
- అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు మిగతా 2లో

## అమెరికా, ఇజ్రాయెల్‌కు ఇరాన్ సుప్రీం లీడర్ వార్నింగ్

ఇజ్రాయెల్, అమెరికాలు దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రతిస్పందన కఠినంగా, నిర్ణయాత్మకంగా ఉంటుందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా హెచ్చరించారు. ఈ దుందుడుకు చర్యకు పాల్పడిన శత్రువులు తీవ్రమైన శిక్షను ఎదుర్కొంటారని ఆయన ప్రతినబూనారు. ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడి చేసిందని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఖమేనీ తొలిసారిగా స్పందించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' లో పోస్ట్ చేశారు. "శిక్ష కొనసాగుతోంది. జయోనిస్ట్ శత్రువు (ఇజ్రాయెల్) చాలా పెద్ద తప్పు చేసింది. ఘోరమైన నేరానికి పాల్పడింది. దానికి శిక్ష పడుతోంది.

### ప్రతీకార చర్యలకు దిగితే ఇరాన్ పరిస్థితి మరింత దుర్భరం అవుతుంది

అణు కేంద్రాలను అమెరికా ధ్వంసం చేసింది. అయితే, ఇప్పటి వరకు టెహ్రాన్ ఎలాంటి ప్రతిచర్యకు దిగలేదు. ఈ నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ నిర్ణయంపైనే అమెరికా కార్యాచరణ ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇరాన్ ప్రభుత్వం శాంతిని కోరుకుంటే, అందుకు తాము సిద్ధంగా ఉన్నామని, లేదు ప్రతీకార చర్యలకు దిగితే ఇరాన్ పరిస్థితి మరింత దుర్భరంగా మారుతుందని, కనీసం సొంత గగనతలాన్ని కూడా రక్షించుకోలేదని రుబియో అన్నారు. అమెరికా సైనిక దళాలకు ఆతిథ్యమిచ్చే దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

### యుద్ధం పెరిగితే.. భారతీయ కార్మికులపై ప్రభావం పడుతుంది

మరొకరు భీకర దాడులు చేసుకుంటున్నారు. జూన్ 13న ఇజ్రాయెల్ ఇరాన్‌లోని అణు సౌకర్యాలు, సైనిక స్థావరాలపై గాలి దాడులు ప్రారంభించింది. దీనికి ప్రతిగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేసింది. ఈ దాడులు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలను మరింత పెంచాయి. ఇది చాలదు అన్నట్లు తాజాగా అమెరికా ఈ యుద్ధంలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంది. ఇరాన్ వెంటన్ శాంతి చర్చలకు రావాలని పిలుపునిస్తూ.. ఈ రోజు ఉదయం మూడు అణు ఆయుధ కేంద్రాలపై దాడులకు పాల్పడింది. దీంతో ఆగ్రహించిన ఇరాన్.. ఇజ్రాయెల్ పై వరుస దాడులు చేస్తుంది.

## కేసీఆర్ కుటుంబాన్ని రేవంతే రక్షిస్తున్నాడు

కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో ఆ రెండు పార్టీలు కలిసి బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కార్ రక్షణ కవచంగా మారిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రూపాయి నాణేనికి బొమ్మా బొరుసు లాంటివని విమర్శించారు. అందుకే కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా అరెస్ట్ చేయడం లేదని అన్నారు. కాళేశ్వరంపై మా స్టాండ్ వెరీ క్లియర్. మోడీ స్టాండే బీజేపీ స్టాండ్. ఊసరవెల్లిలా విధానాలు మార్చుకునే పార్టీ బీజేపీ కాదు. కాళేశ్వరం కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నది నగ్న సత్యం. పదేళ్లు నీతివంతమైన పాలన చేసిన మోడీ.. ఏ ఆధారాల్లేకుండా కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందని చెబుతారా? ఆలోచించండి అని బండి సంజయ్ సూచించారు. కాళేశ్వరం పూర్తి అవినీతిమయమైన ప్రాజెక్టు.. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్షల కోట్లకు అంచనాలు పెంచి కేసీఆర్ దోచుకున్నది ముమ్మాటికీ నిజం. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన కొందరు అధికారులు వందల కోట్లు సంపాదించారంటే ఎంత అవినీతి జరిగిందో ఆలోచించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ కుటుంబానికి రేవంత్ రెడ్డి సర్కార్ రక్షణ కవచంగా మారింది. అందుకే ఆధారాలు ఉన్నా అరెస్ట్ చేయడం లేదని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు తెలిసిపోయాయని వెల్లడించారు.

## అందుకోసమే ఆర్ కృష్ణయ్య మద్దతు కోరడానికి వచ్చా

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. బీసీలకు 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతోందని, వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకొని కమిట్మెంట్‌తో పోరాటం చేయకపోతే చాలా ప్రమాదం ఉంది. ఇప్పుడున్న రిజర్వేషన్లు కూడా తగ్గుతాయని హాట్ కామెంట్స్ చేశారు. బీసీ కాకపోయినా కవిత మన కోసం పోరాటం ప్రారంభించారు.. అందరం ఐక్యంగా ఉద్యమం చేస్తేనే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వస్తాయని చెప్పారు. జూలై 17న జరిగే జాగృతి రైల్ రోకోకు కచ్చితంగా మద్దతు ఇస్తామని ఎమ్మెల్సీ కవితకు ఆర్.కృష్ణయ్య హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో ఇచ్చి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉందన్నారు. అసెంబ్లీలో బిల్లు పాస్ చేశాం.. కానీ కేంద్రం ఆమోదించాలని చెబుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రజా ఉద్యమాలే శరణ్యమని తెలిపారు. అందుకోసమే ఆర్ కృష్ణయ్య మద్దతు కోరడానికి వచ్చామని కీలక వ్యాఖ్యలు చేశారు.

## మద్యం కేసులో.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నోటీసులు జారీ

మరింత ముమ్మరం చేసింది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ఆర్‌సీపీ నాయకుడు,) ఇప్పటికే ఈ కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అరెస్టు చేసి విచారిస్తుండటంతో, ఇప్పుడు ఆయన కుమారుడికి కూడా నోటీసులు అందడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పరిణామం చెవిరెడ్డి కుటుంబంపై సిట్ దృష్టి సారించినట్లు స్పష్టం చేస్తోంది. మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా సిట్ అధికారులు సోమవారం చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నోటీసులు అందజేశారు. ఈ కేసులో ఆయన పాత్రపై . ఇటీవల సిట్ అధికారులు ఈ మద్యం కుంభకోణం కేసులో మోహిత్ రెడ్డి పేరును కూడా చేర్చారు. . ఇదివరకు, సిట్ అధికారులు ఈ కేసులో అనేక మందిని విచారించారు, పలు ఆధారాలను సేకరించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి నోటీసులు జారీ చేయడంతో, ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తు జరుగుతోందని, కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

## దుర్గమ్మ ఆలయాభివృద్ధిలో కీలక మార్పులు

విజయవాడ : ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనుల్లో కొన్ని మార్పులు చేపట్టబోతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అందుకు సంబంధించిన అభివృద్ధి పనులు మరింత త్వరగా చేసేందుకు నగర మున్సిపల్ కమిషనర్‌తోపాటు ఎంపీ, ఎమ్మెల్యేలంతా కలిసి సమిష్టి నిర్ణయం తీసుకున్నామన్నారు. అందుకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చారన్నారు. అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తుల పార్కింగ్ ఏర్పాట్లపై 2047 నాటికి మాస్టర్ ప్లాన్ ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తులకు హోల్డింగ్ ఏరియా ఏర్పాటు చేయాలని కీలక నిర్ణయం తీసుకున్నామని వివరించారు. స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసిజర్‌లో భాగంగా అన్న వితరణలో పూర్తి క్వాలిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే ప్రసాదాలు పూర్తి స్థాయి క్వాలిటీతో ఉండాలని నిర్ణయించామన్నారు. అదే విధంగా ఇంద్రకీలాద్రిపై చెట్లను పెంచే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వివరించారు.

## అలా చేస్తే అసెంబ్లీ రద్దుకు రెడీ

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తే లెజిస్లేటివ్ అసెంబ్లీని రద్దుచేసి మళ్లీ ఎన్నికలు జరిపేందుకు తనకెలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చెప్పారు. రాష్ట్ర హోదా జమ్మూకశ్మీర్ ప్రజల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రిగా ఒమర్ ప్రమాణ స్వీకారం చేశారు. 'రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తారు...కానీ అసెంబ్లీకి ఎన్నికలు మళ్లీ ఫ్రెష్‌గా జరుపుతారు..అంటూ పత్రికల్లో వచ్చిన వార్తలు చదివాను. అలాగే కానీయండి, ఎవరు కాదన్నారు?' అని గుల్మార్గ్‌లో మీడియాతో మంగళవారంనాడు మాట్లాడుతూ ఒమర్ చెప్పారు. ఈ కథనం ఎక్కడ నుంచి వచ్చిందో, ఇక్కడి న్యూస్‌పేపర్‌లో దీనిని తెచ్చిందెవరో తనకు తెలుసుననీ, ఎమ్మెల్యేలను భయపెట్టేందుకు ఇలాంటివి సృష్టిస్తున్నారని అన్నారు. రాష్ట్ర హోదా అనేది ఎమ్మెల్యేకో, ప్రభుత్వానికో చెందినది కాదని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సంబంధించిన అంశమని, ఇందుకు తమ ఎమ్మెల్యేలు అడ్డుకాదని చెప్పారు. రాష్ట్ర హోదా కోసం అసెంబ్లీని రద్దు చేస్తామంటూ ఎమ్మెల్యేలను భయపెట్టదలచుకుంటే అలాగే చేసుకోవచ్చని ఒమర్ అన్నారు. రాష్ట్ర హోదా ఇచ్చిన రోజు తాము స్వయంగా గవర్నర్ వద్దకు వెళ్లి అసెంబ్లీని రద్దు చేయమని సిఫారసు చేస్తామని చెప్పారు. 'ఎమ్మెల్యేలను బెదిరించడం ఎంతమాత్రం సరికాదు. రాష్ట్ర హోదా మా హక్కు. మాది మాకు ఇవ్వండి. వార్తా పత్రికలో ఇలాంటి కథనాల సృష్టి ఆపండి. ఇలాంటివి చెల్లుబాటు కావు" అని ఒమర్ ఘాటుగా వ్యాఖ్యానించారు

## మా వాళ్లను వేధిస్తున్నారు.. పీఎం దృష్టికి తీసుకువెళ్తా

కోల్‌కతా: బెంగాలీ మాట్లాడే ప్రజల పట్ల కొన్ని బీజేపీ పాలిత రాష్ట్రాలు అనుసరిస్తున్న వైఖరిపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మండిపడ్డారు. బెంగాలీ భాష మాట్లాడేవాళ్లపై బంగ్లాదేశీయులంటూ ముద్ర వేసి, వేధిస్తున్నారని ఆరోపించారు. దీనిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అసెంబ్లీ ఛాంబర్‌లో మంగళవారంనాడు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బెంగాలీ మాట్లాడే 300 నుంచి 400 మంది వలస కార్మికులను సరైన డాక్యుమెంట్లు చూపించినప్పటికీ రాజస్థాన్‌లోని ఒక భవనంలో ఈరోజు నిర్బంధించినట్టు తనకు సమాచారం ఉందని చెప్పారు. 'రబీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద వంటి ప్రముఖులు మాట్లాడిన బంగ్లా భాషలో మాట్లాడటం నేరమా? ఈ పరిణామం గురించి ప్రధాన మంత్రి మోదీకి తెలియదని అనుకుంటున్నాను. ఆయన దృష్టికి ఈ విషయాన్ని తీసుకు వెళ్తాను' అని మమతా బెనర్జీ చెప్పారు. రాజస్థాన్‌తో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లో గతంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. రాజస్థాన్‌లో చోటుచేసుకున్న తాజా ఘటనను ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీతో తమ చీఫ్ సెక్రటరీ మాట్లాడినట్టు తెలిపారు. 1971 వరకూ ఎవరైతే వచ్చారో వారంతా భారతీయ పౌరులేనని ఆమె చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి బెంగాల్‌లో పనిచేస్తున్న వలస కార్మికుల సంఖ్య 1.5 కోట్ల వరకూ ఉంటుందని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు.

# బనకచర్లపై ఏం చేద్దాం!

విధానాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వొద్దంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అసలు బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కేంద్రానికి ఇచ్చే ముందే ఏపీ సర్కారు తెలంగాణతో చర్చించి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ఢిల్లీలో విలేకరులతో ఇష్టాగోష్ఠిలో వ్యాఖ్యానించి విషయం తెలిసిందే. గోదావరి, కృష్ణా జలాల వివాదాలపై ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులం కూర్చుని మాట్లాడుకుందామని కూడా ఆయన అన్నారు. కాగా, జరగనున్న రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో బనకచర్ల వ్యవహారంపై కీలకంగా చర్చించనున్నట్లు తెలిసింది. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలోని 6వ అంతస్తులో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో బనకచర్ల వ్యవహారంపై ఆదివారం ఇరిగేషన్ శాఖ ముఖ్య అధికారులు, మంత్రి కూడా కొంత చర్చించినట్టు సమాచారం. ఈ సందర్భంగానే గోదావరి-బనక చర్ల ప్రాజెక్టు విషయంతోపాటు ఏపీతో నెలకొన్న మరికొన్ని వివాదాలపై కూడా చర్చించేందుకు ఇరు రాష్ట్రాల మంత్రులతో సమావేశం నిర్వహించాలనే ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. గతంలో సీఎంల భేటీ తరహాలోనే..రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి గతంలో ప్రజాభవన్ వేదికగా రెండు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి సమావేశమైన విషయం తెలిసిందే. ఆ తరహాలోనే ఈసారి తొలుత అధికారులు, మంత్రులతో కమిటీని నియమించి చర్చించాలని, ఆ తరువాత ఇరువురు ముఖ్యమంత్రులు సమావేశమై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. మంత్రివర్గ సమావేశంలో ఇదే అంశంపై కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు తాము మిగులు జలాలనే వినియోగించుకుంటామని ఏపీ చెబుతున్న నేపథ్యంలో తెలంగాణ పరి?ధిలో గోదావరి, కృష్ణా నదులపై ప్రతిపాదించిన ప్రాజెక్టులన్నింటికీ నిరభ్యంతర పత్రం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఇరు రాష్ట్రాల నీటి వాటాల కేటాయింపుల అంశంపైనా క్యాబినెట్ భేటీలో చర్చించనున్నారు. దీనిపై తీసుకున్న నిర్ణయాల ప్రకారమే ఏపీతో చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితోపాటు పాలమూరు-రంగారెడ్డిలో మూడు ప్యాకేజీల సవరణ, రాజీవ్ భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం సవరణ అంచనాలు, మేడిగుంట వాగు ప్రాజెక్టుల సవరణ అంచనాలపైనా చర్చించనున్నారు. కాళేశ్వరం విచారణ కమిషన్.. గత క్యాబినెట్ సమావేశ వివరాలను ఇవ్వాలని కోరిన నేపథ్యంలో దానిపైనా చర్చించ్చవచ్చని తెలుస్తోంది.

స్థానిక ఎన్నికల నిర్వహణపై చర్చ!

స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా మంత్రివర్గ సమావేశంలో కీలక చర్చ జరగనుంది. ఈ ఎన్నికలు నిర్వహించాలనే ఉద్దేశంతో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం.. దీనికి సంబంధించి హైకోర్టులో ఉన్న కేసుల విషయంలోనూ ముందుకెళ్లాలని ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు.. బీసీ రిజర్వేషన్లను ఖరారు చేశాకే ఎన్నికలకు వెళ్లాలంటూ గతంలో దాఖలైన కేసుల్లో వాదనలు వినిపిస్తూ అఫిడవిట్ దాఖలు చేసేందుకు సిద్ధమైంది. దీంతో కోర్టు కేసులు, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు జరిపేందుకు ఉన్న అవకాశాలు సహా పలు అంశాలపై క్యాబినెట్‌లో కీలకంగా చర్చించనున్నట్లు తెలిసింది. గతంలో స్థానిక ఎన్నికల్లో అమలైన రిజర్వేషన్లపైనా చర్చించి నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. దీంతోపాటు రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణభాగం అలైన్‌మెంట్‌కు క్యాబినెట్‌లో ఆమోదం తెలపనున్నట్టు సమాచారం. అనంతరం ఈ అలైన్‌మెంట్‌ను కేంద్రానికి నివేదించాలనే నిర్ణయం తీసుకోనున్నట్లు, ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగంతోపాటే దక్షిణభాగాన్నీ నిర్మించాలని మరోమారు కేంద్రానికి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలుస్తోంది. కేంద్రం నిర్ణయం తేలిన తరువాత ఈ రహదారి విషయంలో ఎలా ముందుకెళ్లాలనే అంశంపైనా క్యాబినెట్‌లో చర్చించనున్నారు.

హౌసింగ్ బోర్డు భూములపైనా..

హౌసింగ్ బోర్డు పరిధిలో ఉన్న పలు భూముల వ్యవహారంపైనా ఈసారి మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. ఇందులో భాగంగా బాగ్ లింగంపల్లి పరిధిలో బోర్డుకు ఉన్న భూములపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిసింది. ఇందుకు సంబంధించిన ఫైలును కూడా అధికారులు క్యాబినెట్‌కు పంపారు. రాష్ట్రంలో క్రీడల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా క్రీడా పాలసీపైనా మంత్రివర్గం చర్చించనుంది. దీంతోపాటు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కరించాలనే అంశంపై చర్చించనున్నట్టు సమాచారం. రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా ఈ వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం రైతుభరోసా కింద దాదాపు రూ.9 వేల కోట్లను 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంది. ఆ ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాలు నిర్వహించాలని సర్కారు యోచిస్తున్నట్టు తెలిసింది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. మరోవైపు ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, అమలు చేయాల్సిన పథకాలేంటి, ఏయే పథకాలకు ఎన్ని నిధులు కావాలి వంటి అంశాలపై చర్చించనున్నారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం పథకం అమలు అంశంపైనా చర్చించనున్నట్టు సమాచారం. ఇక ఈసారి ప్రణాళిక విభాగంపైనా క్యాబినెట్‌లో చర్చ జరపనున్నట్టు తెలిసింది. కాగా, ఈసారి మంత్రివర్గ సమావేశంలో ముగ్గురు కొత్త మంత్రులు జి.వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి తొలిసారి పాల్గొననున్నారు.

# చదువుకున్న వారు రాజకీయాల్లోకి వచ్చి దేశానికి సేవ చేయాలి

ఇంకొల్లు, గంగవరం రోడ్డులో మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ విద్య ప్రాముఖ్యతను, గురువులు, తల్లిదండ్రులు, సైనికుల పట్ల గౌరవాన్ని నొక్కి చెప్పారు. ముందుగా సైనిక్ స్కూల్ ప్రధాన భవనం, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, బాలుర, బాలికల వసతి గృహాలు, క్యాంటీన్, మెస్ భవనాలను డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్‌తో కలిసి మంత్రి లోకేశ్ ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన దగ్గుబాటి చెంచురామయ్య, దగ్గుబాటి నీలమోహన్ విగ్రహాలను ఆవిష్కరించారు.

గురువులు దైవసమానులు, తల్లుల త్యాగాలు మరువలేనివి

ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ, "గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః అంటారు. మన జీవితంలో పుట్టినప్పటి నుంచి చివరి వరకు గురువులు కీలక పాత్ర పోషిస్తారు. నేను పదో తరగతి వరకు భారతీయ విద్యాభవన్‌లో, ఇంటర్ లిటిల్ ఫ్లవర్‌లో చదివాను. ఆనాటి ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్ రాజ్ రెడ్డి గారు వంటి ఎంతో మంది గురువులు ఇప్పటికీ నాకు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అందుకే గురువులను దేవుడితో సమానంగా గౌరవించాలి" అని తెలిపారు. తల్లుల గొప్పతనాన్ని వివరిస్తూ, "మనల్ని షరతులు లేకుండా ప్రేమించేది అమ్మ మాత్రమే. సుందర్ పిచాయ్ తల్లి ఆయన కోసం ఎన్నో త్యాగాలు చేశారని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు చెప్పారు. అది విని నేను ఆశ్చర్యపోయాను. తల్లుల త్యాగాల వల్లే మనం చదువుకోగలుగుతున్నాం, ఈ స్థాయికి చేరుకుంటున్నాం. అందుకే ప్రతి ఒక్కరూ తల్లులను గౌరవించాలి. ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు తప్పనిసరిగా తల్లి ఆశీర్వాదం తీసుకోవాలి" అని విద్యార్థులకు హితవు పలికారు.

విద్యతోనే పేదరికం దూరం దగ్గుబాటి కుటుంబ సేవలు ప్రశంసనీయం

మారుమూల ప్రాంతంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడంపై లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. "పేదరికం నుంచి బయటపడాలంటే అద్భుతమైన విద్యను అందించాలి. విద్యతోనే జీవితాల్లో మార్పు వస్తుంది. ఈ విషయాన్ని దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారి తండ్రి, దూరదృష్టి కలిగిన దగ్గుబాటి చెంచురామయ్య గారు 1980లలోనే గ్రహించి ఇంటర్, డిగ్రీ, పీజీ కళాశాలలు స్థాపించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు" అని కొనియాడారు. "ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పెద్దమ్మ దగ్గుబాటి పురందేశ్వరి, వారి పిల్లలు హితేష్, నివేదిత అద్భుతమైన విద్యాసంస్థలు నెలకొల్పారు. కేజీ నుంచి పీజీ వరకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ కుటుంబం పనిచేయడం, ఈ ఏడాది సైనిక్ స్కూల్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది" అని అభినందించారు. "పెదనాన్న దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల కోసం పనిచేయాలనే దృక్పథంతో ఈ సైనిక్ స్కూల్‌ను నెలకొల్పారు. గతంలో ఎంపీగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా ప్రజలకు ఎనలేని సేవలందించారు. ఇప్పుడు మూడో తరం ప్రతినిధిగా హితేష్ కూడా తాత, తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుండటం ఆనందదాయకం. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని మంత్రి హామీ ఇచ్చారు.

సైనికుల త్యాగాలు మరువలేనివి

సైనిక్ స్కూల్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ, "పహల్గాం ఉగ్రదాడి ఘటనను ప్రధాని మోదీ ధీటుగా ఎదుర్కొని శత్రువులకు గుణపాఠం చెప్పారు. మన సైనికులు మన కోసం నిలబడుతున్నారు. జవాన్ మురళీనాయక్ వంటి వీరులు దేశం కోసం ప్రాణాలర్పించారు. ఆయన తల్లిదండ్రులను నేను పరామర్శించాను. తల్లిదండ్రులు వద్దన్నా దేశసేవకే అంకితమయ్యారు. సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉన్నాం. అలాంటి గొప్ప సైనికులను అందించడానికే ఈ సైనిక్ స్కూల్. మన ప్రాంత సైనికులు తిరిగి వచ్చినప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాలి, వారికి గౌరవంగా సెల్యూట్ చేయాలి," అని లోకేశ్ ఉద్ఘాటించారు.

నేను రెండు సవాళ్లు స్వీకరించాను

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, "పరీక్షల్లో విఫలమైతే ఆత్మహత్యలు చేసుకోవద్దు. జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. కష్టమైన మార్గాన్నే ఎంచుకోవాలి. నేను రెండు సవాళ్లు స్వీకరించాను. మొదటిది... 40 ఏళ్లుగా గెలవని మంగళగిరిలో పోటీచేసి తొలిసారి ఓడినా, రెండోసారి కసితో పనిచేసి రాష్ట్రంలో మూడో అత్యధిక మెజారిటీతో గెలిచాను. నన్ను ఎంతో ఎగతాళి చేశారు, అయినా గెలుపే లక్ష్యంగా పనిచేశా. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు" అన్నారు. విద్యాశాఖ బాధ్యతలు స్వీకరించడం రెండో సవాల్ అని వెల్లడించారు. ప్రభుత్వ విద్య ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని, రాష్ట్ర విద్యావ్యవస్థను దేశం మొత్తం చూసేలా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. విశాఖలో 3 లక్షల మందితో యోగాసనాలు వేయించి గిన్నిస్ రికార్డ్ సాధించామని గుర్తుచేశారు. యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, అనేక పెట్టుబడులు తీసుకువస్తున్నామని తెలిపారు. "బాగా చదువుకుని, జీవితంలో స్థిరపడి, దేశంలో మార్పు తీసుకురావడానికి, సేవ చేయడానికి రాజకీయాల్లోకి రావాలి" అని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ మాజీ మంత్రి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, డాక్టర్ డీవీఆర్ సైనిక్ స్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ హితేష్ చెంచురామ్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

# ఆ రోజే అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన

ఈ తరుణంలో రూ.94.44 కోట్లతో చేపట్టే అఖండ గోదావరి ప్రాజెక్టుకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ నెల(జూన్) 26న ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేస్తారని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇప్పటికే పుష్కర ఘాట్ల అభివృద్ధికి టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. తొలుత పుష్కర ఘాట్ సుందరీకరణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా హేవలాక్ వంతెన, పుష్కర ఘాట్, కడియం నర్సరీ, కోట సత్తెమ్మ గుడి, నది తీరాలు అభివృద్ధి చేస్తామన్నారు. బోటింగ్, టెంట్ సిటీ, నిత్య హారతి అందుబాటులోకి తేస్తామన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ కు మంత్రి దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు. ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టుతో ఏటా దాదాపు 15 -20 లక్షల మంది పర్యాటకులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. అఖండ గోదావరి ప్రాజెక్టు ద్వారా 8 వేల మందికి పైగా ఉపాధి అవకాశం, ఆర్థిక అభివృద్ధికి కల్పించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిజం కేంద్రాల అభివృద్ధిలో భాగంగా ఏపీ ప్రభుత్వం గోదావరి తీర ప్రాంతంలో అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టనుంది. రూ.97.44 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ కు ఈనెల 27వ తేదిన కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ లు రాజమహేంద్రవరంలో శంకుస్థాపన చేయనున్నారు. చిరకాల వాంఛగా ఉన్న అఖండ గోదావరి ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తాజాగా ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ ఇవాళ రాజమండ్రిలో వెల్లడించారు. 127 సంవత్సరాల రాజమండ్రి హ్యావ్ లాక్ వంతెన పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. రూ.97 కోట్ల 44 లక్షల అంచనాలతో అఖండ గోదావరి ప్రాజెక్టుకు సిద్ధం కానున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఈ ఏడాది ఏపీలో టూరిజం అభివృద్ధి 375 కోట్ల రూపాయల పనులు మంజూరు చేయించుకున్నామన్నారు. ఇకపోతే అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు ద్వారా రాజమహేంద్రవరం నగరం, గోదావరి పర్యాటక ప్రాంతాలకు కొత్త రానున్నాయి. రాష్ట్రాన్ని మరింత పర్యాటక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే లక్ష్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ నిధులు స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్ మెంట్ పథకం ద్వారా మంజూరయ్యాయి. ఈ రూ.97 కోట్లతో రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, కొవ్వూరు, నిడదవోలు వంటి ఇతర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు శరవేగంగా జరగనున్నాయి. రాబోయే పుష్కరాల లోపే ఈ ప్రాజెక్టును పూర్తి చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగనుంది. ఛత్తీస్‌గఢ్‌లోని నవ రాయ్‌పూర్‌లో ఆదివారం నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రసంగించారు. వర్షాకాలంలో మావోయిస్టులను ప్రశాంతంగా కూర్చోనివ్వబోమని, వర్షంలోనూ ఆపరేషన్ కగార్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి అభివృద్ధి ప్రయాణంలో చేరాలని సూచించారు. మావోయిస్టులతో చర్చలు జరపాల్సిన అవసరం లేదని నొక్కి చెప్పారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని తెలిపారు. ఇప్పటికే అనేక మంది శాంతి మార్గాలన్ని ఎంచుకున్నారని గుర్తు చేశారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో పెరుగుతున్న అవకాశాలను స్వీకరించాలని ఛత్తీస్‌గఢ్ యువతను కోరారు. ఎన్ఎఫ్ఎస్‌యూ శాశ్వత క్యాంపస్ మూడేళ్లలో పూర్తిగా అభివృద్ధి చేయబడుతుందని, ఇది ఛత్తీస్‌గఢ్ యువతకు ఫోరెన్సిక్ రంగంలో అపారమైన కెరీర్ అవకాశాలను సృష్టింస్తుందన్నారు. దేశవ్యాప్తంగా అమలు చేయబడిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలతో దేశంలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన భారత్ గురించి ప్రధాని మోడీ దార్శనికత ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, ఆర్థిక పురోగతిపై మాత్రమే గాక సకాలంలో న్యాయం అందించడంపైనా దృష్టి పెట్టిందని తెలిపారు. ఆపరేషన్ కగార్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మరో కీలక ప్రకటన చేశారు. రానున్న వర్షాకాలంలోనూ మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఎక్కడ టెస్ట్ చేపించిన అది ఫేక్ వీడియోనే...

ఎక్కడ టెస్ట్ చేపించిన అది ఫేక్ వీడియోనే...ఈ ప్రమాదం జరగ్గా.. తాజాగా పలు కీలక వీడియోలు వైరల్ గా మారాయి. ఆ వీడియోలలో జగన్ ప్రయాణిస్తున్న కారు చక్రాల కింద పడిపోయిన సింగయ్య తీవ్ర గాయాలతో ప్రాణాలు కోల్పోయాడని పోలీసులు వీడియోల ఆధారంగా గుర్తించారు. దీంతో సింగయ్య మృతికి కారణం అయిన డ్రైవర్ తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఇందులో ఏ2గా మాజీ సీఎం జగన్ ను చేర్చారు. అయితే ఈ ప్రమాదంలో సింగయ్య చనిపోతే.. కవాలనే జగన్ ను ఇరికించి జైల్లో పెట్టాలనే కుట్రలను కూటమి ప్రభుత్వం చేస్తుందని వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి రోజా స్పందిస్తూ.. సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.. వరుస పర్యటనలతో వైసీపీ అధినేత జగన్ కు వస్తున్న జనాదరణ చూసి కూటమి ప్రభుత్వం తట్టుకోలేక పోతుందని.. ఈ క్రమంలో జగన్ పై అక్రమ కేసులు పెడుతున్నారని ఆమె ఆరోపించారు. కూటమి ఏడాది పాలనలో పూర్తిగా విఫలం అయిందని.. దాని నుంచి ప్రజలను డైవర్ట్ చేయడానికే.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని రోజా మండిపడ్డారు. ఎలాగైన జగన్ పై కేసు పెట్టడానికి ఒక ఫేక్ వీడియో ను తయారు చేయించి బయటకు వదిలారని, ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో.. ఫేక్ వీడియో అని, అది ఎక్కడి వెళ్లి టెస్ట్ చేసిన ఫేక్ వీడియో అనే తేలుతుందని, ఈ నెల 18 తేదిన ఘటనలో సింగయ్య మృతికి జగన్ కారు కారణం కాదని ఎస్పీ అన్నారని, కానీ 22 తేదీన ఆయనే ఓ ఫేక్ వీడియో బయటకు తెచ్చి జగన్ కారు గుద్దడం వల్లే సింగయ్య మృతి చెందాడంటూ.. ఒక కట్టు కథ అల్లుతున్నారని పేర్కొన్నారని మాజీ మంత్రి రోజా పోలీసులపై సంచలన ఆరోపణలు చేశారు. సత్తెనపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఏ2గా చేర్చడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని వాహనం చక్రాల కింద పడి సింగయ్య మృతి చెందినట్లు కొన్ని వీడియోల ఆధారంగా పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు వాహన డ్రైవర్‌తో పాటు మరో ఆరుగురిపై కేసు నమోదు చేయగా, అందులో జగన్‌ను రెండో నిందితుడిగా పేర్కొన్నారు. ఈ పరిణామంపై వైసీపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. జగన్‌కు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, ఆయన్ను అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపాలని కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల దృష్టిని తమ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇలాంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 18వ తేదీన జరిగిన ఘటనలో సింగయ్య మృతికి జగన్ కారు కారణం కాదని ఎస్పీయే చెప్పారని, కానీ 22వ తేదీన ఒక ఫేక్ వీడియోను బయటకు తెచ్చి, జగన్ కారు వల్లే ప్రమాదం జరిగిందని కట్టుకథ అల్లుతున్నారని రోజా ఆరోపించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో పూర్తిగా నకిలీదని, దాన్ని ఎక్కడ పరీక్షించినా అది ఫేక్ అని తేలుతుందని ఆమె పేర్కొన్నారు. ఇది పూర్తిగా జగన్‌పై కక్ష సాధించి, ఆయనను ఇబ్బందులకు గురిచేయాలనే దురుద్దేశంతో చేస్తున్న కుట్ర అని రోజా ఆరోపించారు. దృష్టి సారించాలని ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ అండ్ కేపిటల్ సబ్ కమిటీ ఛైర్మన్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సచివాలయంలో జరిగిన సబ్ కమిటీ మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు, కమిటీ సభ్యులైన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. నాన్ టాక్స్ రెవెన్యూ తో పాటుగా కేంద్ర నిధులను కూడా సాధించుకోవలని ఆయన సూచించారు. గత ప్రభుత్వ పథకాలను ఒక్కటి కూడా ఆపకుండా కొత్తగా రూ.33,600 కోట్లను సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 2023-24 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వానికి ఔటర్ రింగ్ రోడ్, ఎక్సైజ్ ఆదాయాలు రాకుండా పోయాయని ఆయన చెప్పారుడిపార్ట్‌మెంట్ ల మధ్య ఖర్చు అంతరాలను తగ్గించి.. అన్నింటిని ఒకే స్థాయిలోకి తీసుకురావాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. బడ్జెట్ కేటాయింపులను అన్ని శాఖలు, డిపార్ట్మెంట్లకు సమానంగా పంచాలని, అలాగే రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో పెండింగ్ లో ఉన్న మేజర్ ప్రాజెక్టులను ప్రాముఖ్యతను అనుసరించి వెంటనే పూర్తి చేయాల ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రం అవసరాలను, ప్రాముఖ్యతల మేరకు బడ్జెట్ నిధులను ఖర్చు చేయాలి.

# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక







**బొమ్మలరామారం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని జలాల్పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇంచార్జి గురు మహేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగలు హాజరై మాట్లాడుతూ జులై ఏడున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మహాజన నేత మందకృష్ణ మాదిగ ఎస్సీ ఉప కులాలలో ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి, పల్లె పల్లెనా మాదిగ ఉప కులాలను ఏకం చేసి సబండ వర్గాల ప్రజల మద్దతు కూడా కట్టిన గొప్ప నాయకులు అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపు ఎరగని పోరాటాన్ని గత 30 ఏళ్లుగా సాగించి వివిధ వర్గాల ఉన్నత భవిష్యత్తు మాటలు వేశారని గుర్తు చేశారు. మాదిగ, ఉపకులాల పక్షాన ఉద్యమిస్తూనే సమాజంలో ఏ వర్గానికి ఆపద వచ్చిన, ఆ సామాజిక వర్గాలకు అండగా నిలిచి కొన్నంత ధైర్యాన్ని అందించాలని తెలిపారు. వికలాంగుల హక్కుల కోసం, వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి వారికి సౌకర్యాలు కల్పించారని కొనియాడారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ పెంపు కోసం అనేక ఉద్యమాలు మంద కృష్ణ మాదిగ నడిపారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు దారుల బియ్యం కోటా పెంపు, మహిళలపై జరుగుతున్న వివక్షత, అత్యాచార కేసులను త్వరగా తేల్చేందుకు పోరాటాలు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించారని కొనియాడారు. అనాధ పిల్లల హక్కుల కోసం ఉద్యమించిన మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలను గుర్తించి భారతదేశ ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును అందజేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా పులిగిల్ల మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా గజ్జెల్లి సురేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా రంగపురం, కార్యదర్శిగా నల్ల వేణు మాదిగ, కమిటీ సభ్యులుగా శివ మాదిగ, ప్రవీణ్ మాదిగ, నవీన్ మాదిగ, నరసింహ మాదిగ, ముఖేష్ మాదిగ, బాబు మాదిగ, నాగరాజు మాదిగ, సందీప్ మాదిగ, అరవింద్ మాదిగ లను ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల మహేందర్ మాదిగ, మైసన్న మాదిగ, దేశ్ముఖ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.....

# 700 దశాబ్దాల చరిత్ర కలిగిన బల్కంపేట ఎల్లమ్మ తల్లి









మనసును పులకరింపజేసి తనువును దైవంలో లీనం చేస్తుంది..
కోరిన కోరికలు తీర్చే బల్కంపేట ఎల్లమ్మ..

**రంగారెడ్డి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దేవాలయం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని బల్కంపేట ప్రాంతంలో ఉన్న ఎల్లమ్మ దేవాలయం.ఏడు వందల సంవత్సరాల క్రితం స్వయంభూమూర్తిగా వెలిసిన ఎల్లమ్మ, బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంగా భక్తుల పూజలు అందుకుంటుంది. దాదాపు 700 ఏళ్లక్రితం హైదరాబాదు నగరం ఏర్పడకముందు బల్కంపేట చుట్టూ పొలాలతో ఒక చిన్న గ్రామంగా ఉండేది. ఒక రైతు తన పొలంలో బావిని తవ్వుతూ ఉండగా అమ్మవారి ఆకృతితో ఉన్న బండరాయి అడ్డొచ్చింది. భక్తితో ఆ విగ్రహాన్ని ఒడ్డుకు చేర్చాలని ప్రయత్నించినా, కదలకపోవడంతో వూళ్లోకెళ్లి జనాన్ని తీసుకొచ్చాడు. తలో చేయి వేసినా కదలలేదు. 'ఇక్కడి నుంచే పూజలు అందుకోవాలన్నది అమ్మవారి అభీష్టం కావచ్చు. దైవనిర్ణయాన్ని కాదనడానికి మనం ఎవరం?' అని శివసత్తులు ఇచ్చిన సలహాతో, మూలవిరాట్టు బావి లోపలనే ఉంచి ఒడ్డున నిలబడే పూజలు చేసేవారు.కొంతకాలానికే, రేణుకా ఎల్లమ్మ మహిమలు చుట్టుపక్కల ప్రాంతాలకూ విస్తరించడంతో, ఓ చిన్న ఆలయం వెలసింది. రాజా శివరాజ్ బహద్దూర్ అనే సంస్థానాధీశుడి హయాంలో 'బెహలూఖాన్ గూడా' గా పిలువబడిన ఈ ప్రాంతం, తరువాతికాలంలో బల్కంపేటగా మారిపోయింది. ఎల్లమ్మతల్లి 'బల్కంపేట ఎల్లమ్మ'గా సుప్రసిద్ధురాలైంది. 1919లో దేవాలయ నిర్మాణం జరిగింది.

**ప్రత్యేకజి...**

అమ్మవారి స్వయంభూమూర్తి శిరసుభాగం వెనుక నుంచీ నిత్యం జలధార ప్రవహిస్తూ ఉంటుంది. ఆ పవిత్ర జలాన్నే భక్తజనం మహాతీర్థంగా స్వీకరిస్తారు. ఆ నీటితో ఇళ్లను శుద్ధిచేసుకుంటే భూతప్రేతపిశాచాది దుష్టశక్తులు పారిపోతాయని ఓ నమ్మకం. స్నానమాడే నీటిలో కాస్తంత తీర్థం కలుపుకుంటే గజ్జి, తామర మొదలైన చర్మరుగ్మతలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు.

**ఉత్సవాలు..**

ఏటా ఆషాఢ మాసం మొదటి మంగళవారం ఎల్లమ్మతల్లి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మూడురోజుల పాటూ జరిగే ఉత్సవాల్ని చూడ్డానికి ముల్లోకాల నుంచీ దేవతలు దిగొస్తారని ప్రతీతి. దాదాపు ఐదు లక్షలమంది జనం హాజరవుతారు. అంతేకాకుండా ప్రతి ఆది, మంగళ, గురువారాలు అమ్మకు అత్యంత ప్రీతిపాత్రమైన రోజులు కనుక ఆ మూడు రోజుల్లో వేలసంఖ్యలో భక్తుల వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు.

# క్రీడా సామాగ్రి పంపిణీ శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






**శేరిలింగంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు, మండల ఎంఈఓ వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంగళవారం శేరిలింగంపల్లి 106 డివిజన్ లో శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత ఖర్చులతో రూ. 1 లక్ష రూపాయల విలువగల క్రీడా సామాగ్రిని విద్యార్థులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసం కూడా చాలా అవసరమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్దేశంతో విద్యార్థులకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఒక్కప్పుడు తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకుని ఉన్నతమైన స్థాయికి ఎదిగానని, ప్రతిఒక్క విద్యార్థి క్రమశిక్షణగా చదువుకుని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ వెంకటయ్య, ఇంచార్జి హెచ్ఎం బల్వంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీ డి కేశవ రెడ్డి, లక్ష్మి, ఉదయ్ కుమారి, దుర్గ భవాని, సూర్యప్రభ, వీరేశం, ధనలక్ష్మి, పద్మావతి, కరుణ, సిద్ధిరామేశ్వర్, నర్సింలు, పద్మజ, పద్మ కుమార్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు గంజాయి కల్తీ కళ్ళు పైన పోలీస్ వారి అవగాహన సదస్సు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు భీంగల్ పట్టణంలో పోలీసు వారి ఆధ్వర్యంలో భీంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ బృందం తో కలిసి గంజాయి, డ్రగ్స్ సేవించడం, కల్తీకల్లు, త్రాగటం వలన వచ్చే అనారోగ్య సమస్యలు దుష్పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. భీంగల్ ఎస్ఐ జి మహేష్ మాట్లాడుతూ గంజాయీ వాడకం వల్ల వచ్చే కొన్ని దుష్ప్రభావాలు మానసిక స్థితి దెబ్బతినడం, మతిస్థిమితం కోలి పోవడం, చదువుపై ఆసక్తి తగ్గిపోవడం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, నేర కార్యకలాపాల్లో జారిపోవడం, వంటి వాటి గురించి ప్రజలకు అవగాహన కలిగించినరు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులు పిల్లలపైనే నిఘా పెట్టాలని పిల్లలకు పిల్లలు తప్పు చేసినప్పుడు నిలదీస్తే పిల్లలని భయం ఉంటుందని ఎస్ఐ మహేష్ చెప్పారు పిల్లలకు లైసెన్స్ లేనప్పుడు వాహనాలు ఇవ్వద్దని ఒకవేళ ప్రమాదం జరిగితే బాధపడేది తల్లిదండ్రులు తప్ప పోలీసు శాఖ కాదని ఒక చక్కటి సూచన చేశారు భీంగల్ మండలంలో బెల్ట్ షాపులో పిల్లలకు మద్యం ఇవ్వడం గానీ అక్కడ కూర్చుని తాగడం గాని మా దృష్టికి వస్తే వైన్స్ యజమాని పైన కేసు పెట్టడం జరుగుతుందని హెచ్చరించారు ఇట్టి కార్యక్రమం భీంగల్ ఎస్.ఐ జి. మహేష్, ఏ ఎస్ ఐ అబ్దుల్ సత్తార్ ఐసిడిఎస్ బృందం మరియు కళాశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు. ఎవరైనా కల్తీ కళ్ళు అమ్మిన, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే 1908 నెంబర్ కి డయల్ చేయాలి, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు గంజాయి లాంటి పదార్థాలు ఎవరైనా వాడిన అమ్మిన మన బాధ్యత అని పోలీస్ శాఖలు తెలియపరచాలని భీంగల్ ఎస్సై జి మహేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# ప్రతి ఒక్కరు నశా ముక్త్ భారత్ ను విజయవంతం చేయాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా ఈ మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం మొక్కలను నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ హాజరు అయి మొక్కలు నాటారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చంధర్ నాయక్ కలెక్టరేట్ ఆవరణ లో మొక్కలు నాచారం. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కామరెడ్డి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో విధ్యార్థులకు వ్యాస రచన, ఉపాన్యాస పోటీలు నిర్వహించడం జరిగింధీ. ఈ కార్యకరమము లో భాగము గా జిల్లా సంక్షేమ ఆధికారి మాట్లాడుతూ. విధ్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పించడమే లక్ష్యం గా జిల్లా సంక్షేమ శాఖ పనిచేస్తుందనీ అన్నారు అన్నారు. . అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగినధి. తరువాత కళాశాల విధ్యార్థిని విధ్యార్థులతో మొక్కలు నాటించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి ఏ ప్రమీల , సూపరింటెండెంట్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంధి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు పూజలు చేసిన కాంగ్రెస్ నాయకులు




**ఆలేరు జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని ఎనిమిదవ వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారులు చిట్టిమిల్ల కలమ్మ, పుప్పాల కొమరయ్యల సొంత ఇంటికి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాజ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు పాము అనిత, నాయకులు ఎగిడ్డి శ్రీశైలం, ఏలూరు భానుమతి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

## పాక్ ప్రభుత్వం ఉగ్రవాదులను ప్రోత్సహించడం సరికాదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** జాతీయ మానవ హక్కుల కమిటీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు విలేకరుల సమావేశంలో జాతీయ మానవహక్కుల కమిటీ జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం పహల్గామ్ లో భారతీయులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దేశంలో టూరిస్టులపై కాల్పులు జరిపి చంపడం మానవ హక్కులకు భంగం కల్పించడం అని ఇలాంటి ఉగ్రవాదులకు పాకిస్తాన్ లాంటి దేశం సపోర్ట్ చేయడం సరికాదని మానవత్వం లేకుండా మనుషులను చంపుతున్న ఉగ్రవాదులకు భారతదేశ ఆర్మీ పౌరులు తగిన బుద్ధి చెప్పడం ఇంతవరకు కేవలం అది ట్రయల్ గా మాత్రమే చేయడం జరిగిందని భారతదేశ ఆర్మీ పౌరులు కేవలము ఉగ్రవాదులపైనే దాడి చేసి తగిన గుణపాఠం చెప్పడం జరిగిందని ఇప్పటికైనా ఉగ్రవాదులు ఎక్కడున్నా తమ తీరును మార్చుకోకపోతే భారతదేశం ఆర్మీ పౌరులు వెతికి గుణపాఠం చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా చైర్మన్ విజయ భాస్కరరావు, జిల్లా కన్వీనర్ రవీందర్ రెడ్డి. జిల్లా సహాయ కార్యదర్శి కటికం రాజిరెడ్డి జిల్లా మీడియా ఇన్చార్జ్ సంకి నారాయణ రాజంపేట మండల చైర్మన్ గండెం నాగభూషణం. పాల్వంచ మండల చైర్మన్ అంబాల రవి. పాల్గొన్నారు

## కాలనీలో చెత్త, చెదారాన్ని మున్సిపల్ సిబ్బందితో తొలగించిన పంగరేక్క...





**భువనగిరి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పేరుకు పోయిన చెత్త, చెదారాన్ని మంగళవారం నాడు తాజా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పంగరెక్క స్వామి మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లామిక్ క్యాలెండర్ లో మొదటి నెల అయిన మొహరం సందర్భంగా షియా ముస్లింలు ఈ పండుగను దైవ ప్రవక్త మహమ్మద్ మనువలు హుస్సేన్ త్యాగాలను స్మరించుకుంటూ, ఎంతో గొప్పగా నిర్వహించుకునే మొహరం (పీరీల పండుగ) సందర్భంగా పీరిలను ఊరేగించడం, అగ్నిగుండాలను దాటడం లాంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ పండుగను హిందూ ముస్లింలు ఎంతో గొప్పగా జరుపుకునే పండుగగా తెలిపారు. మొహరం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఈ కార్యక్రమానికి నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్టబోయిన సబితా గోపాల్, కృష్ణ, మహమ్మద్ రిజ్వాన్ ఆశిష్, కూర శివ, శ్రీధ, మున్ని, బాలమణి, పోశాలు, అనిత, రాజు, మున్సిపల్ సిబ్బంది జవాన్ సానిటరీ ఇన్స్పెక్టర్ రజిత, రవి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన వారోత్సవాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎం రాజేష్ చంద్ర ఐపీఎస్ అధికారి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ కళ్యాణ బృందం ప్రభుత్వ హైస్కూల్ మాచారెడ్డి లో ఎస్సై అనిల్ ఆధ్వర్యంలో మంగళవారం వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నిరాహారపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రంక్ అండ్ డ్రైవ్ సెల్ఫోన్ డ్రైవింగ్, మాదకద్రవ్యాలు, గంజాయి డ్రగ్స్ సేవించి యువత పెడదారి పడద్దని మహిళలకు చిన్న పిల్లలకు జరుగు అత్య నేరాలు, బాల్య వివాహాలు, చిన్నపిల్లలపై జరిగే నేరాల పట్ల భరోసా టీం అవగాహన కల్పించారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తమైతే 1098 కాల్ చేయాలని మొదలగు అంశాలపై అత్యవసర సమయంలో 100 డైల్ సైబర్ నేరాలు నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఉపయోగపడుతుందన్నారు. మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియాలో జరుగు నేరాలు సామాజిక అంశముల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెడ్ కానిస్టేబుల్ చౌకత్, ప్రధానోపాధ్యాయులు, పోలీసు బృందం హెచ్ సి ఎస్ రామంచ తిరుపతిలు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో భరోసా సాయం అందజేసినందుకు మంగళవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసుల బాలరాజ్ మాట్లాడుతూ.. రైతు భరోసా సాయం అందడం ద్వారా రైతుల ఇళ్లలో ఆనందం వెల్లి విరిసిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు ఎకరానికి రూ. 12 వేలు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్, అంజిరెడ్డి, హన్మాండ్లు, అజీమ్, నార్ల సురేష్, ఎజాస్, శ్రీధర్, మోహన్ నాయక్, దాసరి శ్రీను, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు సంబరాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో వాన కాలం ఖరీఫ్ పంటకు రైతు భరోసా రైతు ఖాతాలో రైతు భరోసా జమ చేసినందుకు కామారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎదురుగా మార్కెట్ కమిటీ చైర్మన్ అధ్వారంలో డైరెక్టర్లు రైతు సంబరాలు చేసుకుంటు టపాకాయలు పేల్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిందాబాద్ షబ్బీర్ అలీ, జిందాబాద్ నినాదాలు ఇచ్చి సంబరాలు జరుపుకున్నారు.

## పదహారు లక్షల అంచన వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్లను పర్యవేక్షించిన కార్పొరేటర్... దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆల్విన్ కాలనీ డివిజన్ 124 పరిధిలోని ఈస్ట్ సాయినగరులో 16 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు సీసీ రోడ్లను మంగళవారం ఆయన డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈస్ట్ సాయి నగర్ లోని రోడ్డు నెంబర్ 2 లో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, సుధాకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, విద్య సాగర్, కొండలరావు, అరవింద్ జగిర్ధార్, సాయి, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేబీఆర్ పార్కులో మంత్రులు
## కలెక్టర్ హరిచందన యోగాసనాలు





**శేరిలింగంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్యఅతిధిగా హైద్రాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి ఆధ్వర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని కేబీఆర్ నేషనల్ పార్క్ లో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని యోగాసనాలు చేశారు,ఈ సందర్భంగా మంత్రి కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంతో ఆనందమయ జీవితం గడపడానికి యోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పని ఒత్తిడి, ఆందోళనతో సతమతమవుతున్న ప్రస్తుత బిజీ జీవితానికి యోగా ఎంతో అవరమన్నారు. సంప్రదాయక జీవితానికి దూరమై మన పనులు మనం చేసుకోకుండా ఎలక్ట్రిక్ పరికరాల మీద ఆదరపడుతున్న నేటి యాంత్రిక జీవితంలో యోగసనాలు వేయడం అందరికి ఎంతో అవసరమని, యోగా ద్వారా శారీరిక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుంది కాబట్టి మనమందరం యోగాను ప్రతినిత్యం ఆచరిస్తూ, దినచర్యలో భాగం చేసుకోవాలని తెలియ చేశారు.

## తెలంగాణ పోరాట ఉద్యమ మహిళా కాంగ్రెస్ పార్టీ పవర్ ఫుల్ డైనమిక్ లీడర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి




**శేరిలింగంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విభజన కోసం అహర్నిశలు పోరాటం చేసిన వీర వనిత విజయశాంతి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా ఆమె స్వగృహంలో జరుపుకున్నారు, ఇందులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని స్వీట్లు తినిపించారు, శాలువాలతో సన్మానించారు

## కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**సూర్యాపేట, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నల్లాన్ చక్రవర్తుల మురళీధరచార్యులు ఆధ్వర్యంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామికి ప్రత్యేక అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. ఉదయం ద్వార తోరణ ధ్వజ కుంభ ఆరాధనలు శార్దూల వాహన సేవ మహా పూర్ణాహుతి చక్రస్నానము వసంతోత్సవములు ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో పుష్పయాగం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులను ఊరేగించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## జాగ్రాల్ గ్రామంలో ఇంద్రమ్మ ఇల్లు మరియు నర్సరీని సందర్శించిన భీంగల్ ఎంపీడీవో





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ సంతోష్ కుమార్ జాగరియాల్ గ్రామాన్ని సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో ఉన్న ఇండ్లను సందర్శించి లబ్ధిదారులకు వర్షాకాలం కాబట్టి ఇల్లు నిర్మాణ పనులు తొందరగా చేపట్టాలని లబ్ధిదారులకు చెప్పారు సమస్త ఏదైనా వస్తే మమ్మల్ని తెలియపరచాలని ఎంపీడీఎం ఇంద్రమ్మ కమిటీ సభ్యులకు ప్రజలకు చెప్పారు ఇసుక విషయానికి వస్తే ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం సరఫరా చేసిందని ఎంపీడీవో పేర్కొన్నారు ఉపాధి హామీ నర్సరీ మరియు పల్లె ప్రకృతి వనం లను సందర్శించినారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని మరియు బేస్మెంట్ పూర్తయిన వాటికి వెంటనే పేమెంట్ కు ప్రతిపాదనలు పంపాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించినారు నర్సరీని సందర్శించి వర్షాలు ప్రారంభమైనందున వెంటనే గుంతలు తీసే ప్రక్రియ ప్రారంభించాలని సంబంధిత ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించడం అయినది గ్రామంలో గల పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో ఏపీఓ జీ నర్సయ్య ,పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ఇంద్రమ్మ కమిటీ జాగరియల్ చైర్మన్ శీన్ రెడ్డి( అలియాస్) రాజన్న గ్రామ ప్రజలు నాయకులు రత్నయ్య ఇంద్రమ్మ కమిటీ మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమల గ్రాండ్ హోటల్లో ఈగలు, వెంట్రుకల బిర్యాని



**సూర్యాపేట, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట పట్టణంలో ఎంతో ఫేమస్ అయినా తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో ఉన్న తిరుమల గ్రాండ్ హోటల్ కు (మధ్యాహ్నం 03.30) ముగ్గురు కస్టమర్లు వచ్చి బిర్యాని ఆర్డర్ ఇవ్వగా, ఆ బిర్యాని తింటున్న ముగ్గురిలో ఒకరి ప్లేట్ లో ఈగలు వచ్చాయి. అదే హోటల్లో పక్క టేబుల్ మరో ఇద్దరు కస్టమర్ లలో ఒక చికెన్ బిర్యాని, మరొకరు మష్రూమ్ బిర్యానీ ఆర్డర్ ఇవ్వగా, మష్రూమ్ బిర్యానీలో తల వెంట్రుకలు రావడం గమనార్హం.. ఎంతో ఫేమస్ అని ఆన్లైన్లో రేటింగ్ చూసి, మీ హోటల్ కు బిర్యాని తినడానికి వచ్చామని కస్టమర్లు, హోటల్ మేనేజ్మెంట్ వారికి చెప్పగా, ఏదో అనుకోకుండా జరిగిందిలే , కావాలనైతే చేయం కదా అంటూ సముదాయించి బిల్ కట్టించుకొని పంపించారు.. దీంతో ఆ కస్టమర్ లు జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులకు పిర్యాదు చేసినట్లు తెలిసింది.

# అమెరికా దురహంకార చర్యలను ఖండించండి

అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం...

సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో ట్రంపు దిష్టిబొమ్మ దహనం ....






**(ఆలేరు జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ, పరోక్ష, ప్రత్యక్ష దాడులు రోజురోజుకు పెచ్చరిల్లిపోతున్నాయని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతిలు అన్నారు. మంగళవారం నాడు వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన నిరసన కార్యక్రమంలో భాగంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం అమెరికా అధ్యక్షులు ట్రంపు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనా, ఇరాన్, ఇజ్రాయిల్ దేశాలపై వరుస దాడులకు పాల్పడిన అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రపంచంలో అశాంతిని నెలకొల్పి, తమ రాజకీయాలను యదేచ్ఛగా కొనసాగించడానికి చేస్తున్న కుట్రలో భాగమేనని వారు మండిపడ్డారు. ఇరాన్ పై అమెరికా దాడులను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. పశ్చిమ ఆసియా దేశాలలో అమెరికా అనవసరమైన జోక్యాన్ని చేసుకుంటూ, ఆయా దేశాల సర్వౌమాదికారన్ని విచ్ఛిన్నం చేసేందుకు చేస్తున్న కుట్రలలో భాగమే యుద్ధ వాతావరణం అని వివరించారు. అమెరికా సామ్రాజ్యవాదం గతంలో ఆఫ్ఘనిస్తాన్, లేబనాన్, ఇరాక్, సిరియా, జోర్డాన్, ప్రస్తుతం పాలస్తీనా, ఇరాకులపై తమ దోపిడీ, దురాక్రమనలో భాగంగా దాడులు కొనసాగిస్తుందని మండిపడ్డారు. అమెరికా అన్యాయుదా సైనిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న దాడులను యావత్ ప్రపంచం ముక్తకంఠంతో ఖండించినప్పటికీ తనపైఖరి మార్చుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రధానంగా చమురు నిక్షేపాలను స్వాధీనం చేసుకునే లక్ష్యంగా దాడులు జరపడాన్ని వారు తప్పు పట్టారు. అమెరికా సామ్రాజ్యవాదానికి తొత్తులుగా ఉన్న దేశాలు తప్ప ఇతర మెజార్టీ ప్రపంచ దేశాలలో అమెరికా అలంకరణ తప్పు పట్టడం గొప్ప విషయంగా అభివర్ణించారు. అమెరికా దేశంలోనే మెజార్టీ ప్రజలు అమెరికా చర్యలను ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టడం ఆ దేశ కుట్రలను, స్వార్థపూరిత విధానాలను ప్రజలు అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్ నాయకులు కళ్లెపు అడివయ్య, పద్మ సుదర్శన్, రంగు తాజా మాజీ సర్పంచ్ కట్ట సమరసింహారెడ్డి, మారుజోడు సిద్దేశ్వర్, చీరబోయిన కొమురయ్య, మామిడాల బాల మల్లేష్, గడ్డం మంకయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, వంగాల నరసింహారెడ్డి, ఆర్ ఉదయ్, తమ్మడి అంజయ్య, గోవింద్ పరమేష్, చింతకింది సత్యనారాయణ, తమ్మడి రమేష్, సుంచు రాములు, దొంతిరి అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మె విజయవంతం కోసం కార్మిక వర్గాలు ముందుకు రావాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపు...





**భువనగిరి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దేశంలోని కార్మిక వర్గ హక్కుల కోసం జులై 9న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ కాంట్రాక్టు ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో ఎస్ ఈ కృష్ణయ్య, మెగా కంపెనీ ఏఎం కార్యాలయంలో సమ్మె నోటీసులను సంఘం ప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల పూర్తి కావస్తున్న నేటికీ మిషన్ భగీరథ కార్మికులకు వేతనాలు రాలేదని అన్నారు. వెంటనే కార్మికుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం అయినందున మిషన్ భగీరథ ఉద్యోగుల పిల్లల చదువులకు, పుస్తకాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోట్లను రద్దు చేయాలని జులై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తున్న తప్ప కార్మిక సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని మండిపడ్డారు. కనీస వేతనం, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కును లేబర్ కోడ్ల ద్వారా కల రాయబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికుల శ్రమదోపిడికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటినుండి కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల 35వేల కోట్ల రూపాయలను రద్దు చేశారని తెలిపారు. కార్మిక హక్కుల కోసం జరిగే పోరాటానికి కార్మికులు రాజకీయాలకు అతీతంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో కార్మిక సంఘాలకు ఇచ్చిన జులై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం తమ కర్తవ్యం గా భావించి సమ్మెలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను, కార్యనిర్వహక అధ్యక్షులు మల్లేష్, నాయకులు మహేష్, వంగూరు జంగయ్య, ఎం జంగయ్య, లింగస్వామి, మైసయ్య, కరుణాకర్, పరశురాం, తదితరులు పాల్గొన్నారు....

# ఆగస్టు 15 లోపు రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి




వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆగస్టు 15 నాటికి భూ భారతి రెవెన్యూ సదస్సుల క్రింద వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆన్ లైన్ నుంచి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కోండా సురేఖ హాజరయ్యారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ. 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్ తో ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రోక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. డెంగ్యూ, మల్లేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను నియంత్రించేందుకు జిల్లాల్లో పటిష్ట చర్యలు తీసుకోవాలని, కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన కల్పన, పర్యవేక్షణ వంటి పలు కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వల్నరబుల్ ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి లక్షణాలు గల ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి అవసరమైన చికిత్స అందించాలని అన్నారు.

**ఆన్ లైన్ నుంచి వీసి లో పాల్గోన్న ..**

.అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గోన్నాలని అన్నారు. గతం కంటే మెరుగ్గా ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. జిల్లాలో వి.ఐ.పి పర్యటనల సందర్భంగా తప్పనిసరిగా మొక్కలు నాటేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ పరిధిలో ఎత్తైన మొక్కలు నాటి వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలని అన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం లక్ష్యాలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ... భూ భారతి సదస్సులలో 32592 అప్లికేషన్స్ వచ్చాయని అందులో 27223 ఆన్లైన్ అప్లోడ్ చేశామని, 7269 నోటీసులు జారిచేశామని పరిష్కారం సైతం వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. సీజనల్ వ్యాధుల గూర్చి ముందస్తు అధికారులకు దిశానిర్దేశం చేశామని తెలిపారు. ప్రజల జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత, జిల్లా అదనపు కలెక్టర్ లు చందర్, విక్టర్, హౌసింగ్ పీడీ జ్యోతి, డిఎం%డ%హెచ్ఓ చంద్రశేఖర్, డిఆర్డిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా జరుపుకోవాలి

ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రస్వామి, శంకర్ ల పిలుపు...






**(మోటకొండూర్ జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దేశంలో కుల వ్యవస్థ లో భాగంగా అన్నగారిపోయిన కులాలకు సామాజిక చైతన్యమే అంతిమ పరిష్కారం అని నమ్మి మహాజన సమూహంగా అన్ని కులాలను ఏకం చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిరంతరం సబ్బండ వర్గాల కోసం పనిచేశారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించిన ముఖ్యుల సమావేశానికి పట్టణ నాయకులు కొంపల్లిపరశురాం అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రభావంతో అన్నగారిన వర్గాలలో సామాజిక చైతన్యం రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి, కుల సంఘాలను ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చేందుకు మందకృష్ణ మాదిగ చేసిన మరువలేనిది అని చెప్పారు. అన్ని కులాలకు తన వంతు సహాయ సహకారాలు అందించి, మాదిగల ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాకుండా అనగారిన వర్గాల కులాలకు, సంక్షేమం కోసం కృషి చేసిందని గుర్తు చేశారు. ఆయన పోరాటంలో భాగంగా ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు, రేషన్ బియ్యం పెంపు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళల సమస్యల పరిష్కారం కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు కోసం అనేక పోరాటాలు నడిపే విజయం సాధించడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ఆయన చేసిన కృషి ఫలితమే పద్మశ్రీ అవార్డు అని అన్నారు. జులై 7 నుండి 31 వరకు జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాలలో విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ నేతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బోట్ల నరసింహులు మాదిగ, పెద్ద శ్రీను మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు బోట్ల వంగపల్లి నరేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీ సీఈవో, తాసిల్దార్....





**ఆలేరు జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైతు వేదిక, మండలంలోని కొలనుపాక, గుండ్లగూడెం గ్రామాలలో గల రైతు వేదికలలో తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఆలేరు సిఐ కొండలరావు, ఏ ఈ ఓ శాలిని ఏఈఓ శివకుమార్, సీసీ సరస్వతి, కనుపాక గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, గుండ్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్, సర్వ నాయకులు పాల్గొన్నారు.....

## మహిళలుఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలి

మహిళలు అన్ని రంగాల్లో ముందు%శీ%డాలి.




**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు భీంగల్ పట్టణంలో మహిళా సమాఖ్య సమావేశం భీంగల్ ఎంపీడీవో కార్యాలయం లో నిర్వహించారు.ఇట్టి సమావేశంలో మండల సమాఖ్య సభ్యులు అన్ని గ్రామాల %ూా% అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన భీంగల్ ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు బ్యాంకు లింకేజీ శ్రీనిధి లోను తీసుకొని ఆదాయ అభివృద్ధి మార్గాలు పొందించుకొని లాభాలు అర్జించాలని కోరారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు స్త్రీ నిధి ద్వారా ఇల్లు నిర్మించాకోడానికి ఆర్థిక సహాయం చేసి లోన్ అందించాలని ఐకెపి అధికారులకు కోరారు. అదే విధంగా రాబోయే వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అంటూ రోగాల నివారణ కొరకు అవగాహనా కల్పించి ఇంటి పరిసరాలు, ఇంట్లో నిలువ నీటిని పారబోయించాలని కోరారు.. ఆరోగ్యంపై అవగాహనా కల్పించాలని గ్రామంలో ఉన్న ఆశ వర్కర్లు గాని మహిళా మండల్ సభ్యురాలు గాని గ్రామంలో ఎటువంటి సమస్యలున్న ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఏపీఎం రవీందర్, %జజ% లు జిల్లా కోఆర్డినేటర్ ఐకెపి శ్రీనివాస్ సీసీ ప్రస్తు నరేష్ లలిత మహిళా సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## గన్నవరంలోఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్

**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గన్నవరంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు, నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు సక్రమంగా వేతనాలు చెల్లించలేదని తెలుసుకొని వీఆర్పిని ప్రశ్నించారు. ఆరు రోజులు పనులు చేస్తే మూడు రోజులే వేతనాలు చెల్లిస్తున్నారని వీఆర్పిని ప్రశ్నించారు . ఈ సమస్యను మండల అభివృద్ధి అధికారి పరిష్కారం చూపాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో గత సంవత్సరం నుండి కొళాయిలు సక్రమంగా పనిచేయడం లేదని ఆ సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మారిశెట్టి రాజా గొంప కృష్ణ బైన మురళి లంక సతీష్, సుధాకర్ పాల్గొన్నారు.

## సమయపాలనతో మెరుగైన సేవలు
## ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ



**వేపాడ జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** సచివాలయం సిబ్బంది సంయపాలన పాటించడంతో గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఆతవ సచివాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరు, హాజరు పట్టికను సమీక్షించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో అందించాలని సూచించారు. అలాగే నిర్మాణంలో ఉన్న రైతు సేవా కేంద్రం, హెల్త్ క్లినిక్ సెంటర్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొప్ప వేమన రాము, పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి..





**వేపాడ జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** శృంగవరపుకోట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు.ఈ మేరకు మంగళవారం విజయవాడలో పలువురు రాష్ట్ర మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కింజరాపు అచ్చెం నాయుడులను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి తెలిపారు.ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఎస్.కోట నియోజకవర్గంలో గిరిజన గ్రామాలకు రోడ్లతో పాటు గిరిజనులకు మెరుగైన తాగు నీటి సదుపాయం అందించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కోరమన్నారు.నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యంఅందించడం కోసం కొత్త బస్సులు కేటాయించాలని రవాణా,యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరామనితెలిపారు.కొత్తవలస పట్టణ కేంద్రంలో నూతన రైతు బజార్ ఏర్పాటు చేయవలసిందిగా వ్యవసాయ,సహకార మార్కెటింగ్, మత్స్యకార శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడుకి విజ్ఞప్తి చేయడమైం దని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట రాష్ట్ర పార్టీ,కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్,ఎల్. కోట మాజీ ఎంపీపీ కొల్లి రమణ మూర్తి,గవర కార్పొరేషన్ డైరెక్టర్ మళ్ళ రామకృష్ణ, చింతలపాలెం సర్పంచ్ మాకిన నవీన్ పాత్రుడు, సాగర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పాదక సంఘంలో బరకాల పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతూరు మండల కేంద్రంలో గల రైతు ఉత్పాదక ప్రేమ సాయి నవ కిసాన్ హార్ట్ కల్చరల్ అండ్ అగ్రికల్చరల్ ఫార్మర్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఐ ఐ ఎం ఆర్ ఆధ్వర్యంలో షెడ్యూలు తెగలకు చెందిన రైతు వాటాదారులకు బరకాల పంపిణీ చేయడం జరిగింది . భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ వారు ఆధ్వర్యంలో పరకాల మంగళవారం రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీఈవో గాడి చంద్రిక డైరెక్టర్ గాడి రామచంద్రమూర్తి డైరెక్టర్ లగుడు శ్రీనివాసరావు డైరెక్టర్ పైన పోతురాజు డైరెక్టర్ సింగంపల్లి రామనాయుడు ఫార్మర్స్ అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ కామర్స్ సమావేశంలో డాక్టర్ కాంపల్లి శంకర్ పేపర్ ప్రజెంటేషన్

తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశంలో...

వికసిత్ భారత్ ఏ 2047 ట్రాన్స్ఫర్మేటివ్ రోల్ ఆఫ్ కామర్స్ లో భాగంగా..

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి హాజరైన కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్






**బెల్లంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ మంగళవారం తెలంగాణ విశ్వవిద్యాలయంలో జరిగిన కామర్స్ సమావేశంలో పరిశోధన పత్రాన్ని సమర్పించారు.తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ఆరవ వార్షిక సమావేశం సందర్భంగా "వికసిత్ భారత్ 2047 ట్రాన్స్ఫర్ వే టు రూల్ ఆఫ్ కామర్స్ అనే ప్రత్యేక సదస్సును నిర్వహించారు. తెలంగాణ విశ్వవిద్యాలయ కామర్స్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రిన్సిపాల్ అలాగే కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ హాజరయ్యారు."టూరిజం మీట్స్ ఫైనాన్స్..గ్రీన్ ఇన్వెస్ట్మెంట్స్ ఫర్ ఏ సస్టేనేబుల్ ఫ్యూచర్" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. పర్యాటక రంగం..ఆర్థిక రంగం..పెట్టుబడి రంగం..స్థిరమైన భవిష్యత్తు అనే అంశాల మేళవింపుగా పలు విషయాలు చర్చించారు.ఆయన ప్రస్తావించిన ఆయా విషయాలను ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాల కిష్ట రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు, రిజిస్టర్ ప్రొఫెసర్ మాదారపు యాదగిరి, డీన్ అలాగే హెడ్ గోపిశెట్టి రాంబాబు, ప్రొఫెసర్ పురుషోత్తం రావు,ప్రొఫెసర్ చెన్నప్ప ప్రొఫెసర్ రవికుమార్ జాస్తి,అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.రాజ్ కుమార్ డాక్టర్ జి.శ్రీనివాస్ ప్రొఫెసర్లు అసోసియేట్ ప్రొఫెసర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ బోధన సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## దళిత మహిళ వృద్ధురాలిపై దాడి చేసిన వారిపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టలి






మాదిగ హక్కుల దండోరా డిమాండ్

**బెల్లంపల్లి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో గత 50 సంవత్సరాలుగా కొత్తురి పోసమ్మ అనే దళిత ఎస్సి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక వృద్ధ మహిళా తన భూమి సర్వే నంబర్ 87 కన్నాల గ్రామ శివారులో గల తన భూమిలో గత 2 రెండు రోజుల నుండి పత్తి విత్తనాలు వేస్తున్న సమయంలో 20 06.2025 నాడు ఉదయం సమయం సుమారు 11 గంటల సమయంలో తొంగల మల్లేష్.అతని భార్య తొంగల సత్తమ్మ.వారి కుమారుడు తొంగల కృష్ణ లు వచ్చి నా భూమి మీదకు వచ్చి భూమి నాది ఈ భూమిలోకి నువ్వెందుకు వచ్చావే అని కులం పేరుతో నానా భూతుల తిడుతూ దాడి చేయడానికి ప్రయత్నించాడన్ని మాదిగ హక్కుల దండోరా ఖండిస్తుంది.ఈ భూమి నాది నేను గత 50 సంవత్సరాల నుండి చేసుకుంటున్నాను.మీరెందుకు వస్తున్నారు అని అనగా గొడవ చేసి వెళ్ళిపోయారు.మళ్ళీ మరుసటి రోజు 21.06.25 నాడు యదావిధిగా విత్తనాలు వేస్తున్న సమయంలో మళ్ళీ తొంగల.మల్లేష్ భార్య తొంగల.సత్తమ్మ వారి కుమారుడు తొంగల కృష్ణ వచ్చి కులం పేరుతో మాదిగ దాన నీకు సిగ్గులేదా అని నానా భుతులు తిడుతూ వృద్ధ దళిత మహిళ పోసమ్మా మీద విచక్షణ రహితంగా రక్తాలు కారేలా దాడిచేసి జాకెట్ చించి చంపే ప్రయత్నం చేసిన తొంగల.మల్లేష్.తొంగల సత్తెమ్మ. తొంగల కృష్ణ ల పైన ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు హత్య యత్నం కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని మాదిగ హక్కుల దండోరా డిమాండ్ చేస్తుంది.ఈ సందర్భంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సు మాట్లాడుతూ...ఈ దేశంలో రాష్ట్రంలో దళిత బలహీన అణగారిన వర్గాల పైన నిరంతరం దాడులు జరుగుతున్నాయి. మహిళలను మానభంగాలు చేస్తూ హత్యలు చేస్తున్నారు.కొన్ని చోట్ల గుడిలోకి కూడా రానివ్వడం లేదు. గుడిలోకి వెళిత మా పైన దాడులు చేయడం,గ్రామ బహిష్కరణ చేయడం జరుగుతున్నాయి.రాష్ట్రంలో దేశంలో ఎంత ఘోరమైన దురాగతాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిన్నకుండి పోవడం చాలా బాధాకరం అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా దళిత అణగారిన పీడిత వర్గాల కోసం కఠిన తరమైన చట్టాలను రూపొందించి వెంటనే శిక్షలు పడేలా చేయాలని మాదిగ హక్కుల దండోరాడిమాండ్ చేసింది అన్నారు. అలాగే ఈ విషయమై తొందరలోనే ఎస్సి ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కు అలాగే మానవ హక్కుల కమిషన్ ని కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గంగారపు రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,కుషణపల్లి నారాయణ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఆకునూరి రాజ్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఇడిగిరాల ప్రసాద్ జిల్లా కార్యదర్శి,గొగర్ల శేఖర్ నియోజక వర్గ చెరికల ఇంచార్జి, కలువల అనిల్ కుమార్ మాదిగ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు,దాసారపు తిరుపతి సీనియర్ నాయకులు, బోగే రాజయ్య పట్టణ ఉపాధ్యక్షుడు, వేముల మల్లేష్ పట్టణ కోశాధికారి, తదితరాలు పాల్గొన్నారు...

## ప్రయాణికుల సంక్షేమం కోసమే ప్రభుత్వం 4 కోట్ల 50 లక్షలు రూపాయలతో ఎల్లారెడ్డి నూతన బస్టాండ్ ప్రారంభం

రాష్ట్ర రవాణా శాఖ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..








**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రయాణికులకు పూర్తిస్థాయిలో సౌకర్యం కల్పించేందుకే ఎల్లారెడ్డి పట్టణంలో ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మాణం చేపట్టి మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం మీ సందర్భంగా మాట్లాడుతూ 4 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా నిర్మించిన టిజీఎస్ఆర్టిసి బస్ స్టాండ్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, ఈ కార్యక్రమంలో పాల్గొనీ ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సహాయం చేయడానికి ఆయన శాసన సభ్యులు అయ్యారు అని అన్నారు. హైదరాబాద్ లో ఎప్పుడూ కలిసిన ఎల్లారెడ్డి బస్ డిపో అడుగుతారు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం రాకముందు ఆర్టీసీ మూతపడే పరిస్థితి ఉండేది.. ఒక్క కొత్త బస్సు కొనలేదు..ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 190 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. 6300 కోట్ల విలువైన ఉచిత ప్రయాణం చేశారు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నై చెలెగా బస్సుకా పయ్య అని ఉద్యమాన్ని చేశారు .వారు సమ్మె చేసి మరణిస్తున్న పట్టించుకోలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కారం చేసినట్లు తెలిపారు. మేము రెండు కొత్త బస్సు డిపో లు పెద్దపల్లి జిల్లా కేంద్రం ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం కు అందించాం అన్నారు. ఎల్లారెడ్డి బస్ డిపో పై ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. చరిత్ర లో 9 రోజుల్లో 9 వేల కోట్ల పంట పెట్టుబడి సహాయం అందించినట్లు తెలిపారు. గతంలో పంట పెట్టుబడి సహాయం మూడు నెలల వరకు ఇచ్చేది.. మేము 9 రోజుల్లో 9 వేల కోట్లు వేశాం అన్నారు. దేశంలో29 రాష్ట్రాలు ఉంటే సన్న బియ్యం పంపిణీ తెలంగాణ లో మాత్రమే ఇస్తున్నాం అని గుర్తు చేశారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్లు బోనస్ ,రైతు రుణమాఫీ , ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. 10 ఏళ్లలో ఎంత మందికి డబుల్ బెడ్ రూం లు ఇచ్చారు..మేము ఒక సంవత్సరంలోనే ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే కార్యక్రమం ప్రభుత్వం తీసుకుంది అన్నారు. 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా.. ఇప్పుడు అప్లికేషన్ పెట్టుకోగానే రేషన్ కార్డు ఇస్తున్నాం ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు పెంచడానికి రాజీవ్ యువ వికాసం తీసుకొస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ ఎంపీగా ఢిల్లీ వేదికగా సోనియా గాంధీ ని ఒప్పించడానికి శక్తి మేర పని శేషమన్నారు. 10 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం చేశారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు విద్యార్థి రైతు, కార్మికులు సంతోషంగా ఉండేలా అనేక కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. మదన్ మోహన్ కి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. బస్ స్టేషన్ నిర్మాణం ,కొత్త బస్సుల ఏర్పాటు పై వారికి అభినందనలు తెలిపారు. జుక్కల్ ఎల్లారెడ్డి కి అనుసంధానంగా బస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు శాసన సభలో మదన్ మోహన్ త్వరగా స్పందిస్తారు అని గుర్తు చేశారు. నిద్రలో లేచిన నుండి ఎల్లారెడ్డి అభివృద్ధి పై మాట్లాడతారు అని చమత్కరించారు. నేను 1999 లో ఎన్ ఎస్ యు ఐ లగా అధ్యక్షుడిగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా ఎంపీ గా ఇప్పుడు హుస్నాబాద్ ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి అయ్యాను. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ మాట్లాడుతూ మంత్రి మన ప్రాంతానికి రావడం మన అదృష్టం. వెనుకబడ్డ ప్రాంతం బస్ స్టాండ్ లేక వానలో, ఎండలో తడిచే వాళ్ళం అని గుర్తు చేశారు. సామాన్యులకు బస్సే మనకు పరమావధి అని అన్నారు. బస్ పేదోడి ఏయిర్ పోర్ట్ బస్ స్టాండ్ అన్నారు. బస్టాండ్ ఏర్పాటు చేసినందుకు సీఎం, డైప్యూటీ సీఎం, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదములు తెలిపారు. 9 నెలలనుండి నిధులను సేకరించి బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. బస్సులు ఎక్కితే కానీ జీవం లేదు ఇక్కడి పజలకు బస్టాండు మంచి సౌకర్యంగా మారిందని అన్నారు. విద్యార్థులు రైతు కుటుంబాలనుంచి వచ్చినవారే ఉన్నారు అని అన్నారు. బస్ డిపో ఏర్పాటు 40 ఏండ్ల ఆకాంక్ష కలగానే మిగిలిందని దీనిపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్పందించి ఆకాంక్ష నెరవేర్చాలని కోరారు. డిపో స్థలం ఉంది. బస్ డిపో అందించి ప్రజల కోరిక తీర్చాలి అన్నారు. తెలంగాణా రావడానికి పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉండి పార్లమెంట్ లో పోరాడాడు అన్నారు. నా జీవితంలో సువర్ణ అక్షరాలతో రాసుకునే రోజు ఇది అన్నారు. బస్ స్టాండ్ రావడానికి కృషి చేసిన అందరికి ధన్యవాదములు తెలిపారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఈ ఎల్లారెడ్డికి బస్ డిపో మంజూరు చేయాలని ప్రజల తరపున కోరుతున్నాట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 25-06-2025

# 12వ పి.ఆర్.సి కమిషన్ వెంటనే నియమించాలి

శాఖ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎల్. సాయి శ్రీనివాస్




**జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** 12వ పి.ఆర్.సి కమిషన్ ని వెంటనే నియమించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎల్. సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రేడు టు హెడ్మాస్టర్స్, స్కూల్ అసిస్టెంట్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం లుగా ఇటీవల పదోన్నతి పొందిన ఆదోని పట్టణ ఉపాధ్యాయులకు ఎస్ టి యు ఆదోని పట్టణ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ హైస్కూల్ నందు జిల్లా అధ్యక్షులు శ్రీ ఎస్. గోకారి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఘన సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎల్. సాయి శ్రీనివాస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయినప్పటికీ ఇంకా పెండింగ్ బకాయిలను పూర్తిగా చెల్లించలేదని కావున వెంటనే పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలు, 11వ పిఆర్సి బకాయిలు, పిఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలు మరియు సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలను, పదవి విరమణ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. గత ప్రభుత్వం 2023 జూలై నెలలో 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయడమైనదని. ప్రస్తుత ప్రభుత్వం 12వ పిఆర్సి కమిషన్ పునరుద్ధరణకు కృషిచేసి వెంటనే 12వ పిఆర్సి ని రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగ కార్మికులకు అమలు చేయాలని, పిఆర్సి అమలు ఆలస్యమైతే ఇంటీరియమ్ రిలీఫ్ ను ప్రకటించాలని కోరారు. 2024 జనవరి నుండి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు చెల్లించవలసిన 3 డి ఏ బకాయిలను జులై 2025 జీతం నుండి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల పదోన్నతులు బదిలీలు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే కేడర్ స్ట్రెంత్ ను, పొజిషన్ ఐడీలను అప్డేషన్ చేసి 2025 జూన్ నెల జీతాలు సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వపు అధ్యక్షులు శ్రీ ఈ. షణ్ముర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ టి.కే. జనార్ధన, రాష్ట్ర సహాధ్యక్షులు %జ%.నాగరాజు , రాష్ట్ర కార్యదర్శి %దీ%.నాగరాజు, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ వీరచంద్ర యాదవ్, రాష్ట్ర నాయకులు రమేష్ నాయుడు, లోకేనాయక్, ప్రహల్లాద, సీనియర్ నాయకులు సత్యనారాయణ, షఫీ, కుంపటి నారాయణ, పట్టణ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రవి, భీమరాజు, ఉరుకుందప మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థి చదువు బాధ్యతలు తీసుకున్న ఎన్నారై రమేష్.



**ఆలమూరు, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** కటిక పేదరికం కుటుంబాలలో కూడా చదువుల తల్లులు పుడుతూ ఉంటారు.అటువంటి వారిని గుర్తించి దాతలు ఆదుకుంటూ ఉంటారు. అదే జరిగింది ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన కోమలి రమాదేవి విషయంలో. ఈ అమ్మాయి చెముడులంక జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి పూర్తి చేసుకుంది. ఆ స్కూల్లో మొత్తం 220 మంది పదో తరగతి పరీక్షలు వ్రాయగా వారందరిలో రమాదేవి 564 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది.ఇన్ని మార్కులు సాధిస్తే ఆ కుటుంబంలో ఎంతో ఆనందం ఉంటుంది. కాని ఆ కుటుంబంలో అలా లేదు. ఎందుకంటే రమాదేవి తండ్రి బాల్యంలోనే మృతిచెందగా తల్లి వ్యవసాయ కూలి పనులకు వెళ్లి ఈ అమ్మాయిని ఇప్పటివరకు చదివించింది. ఈ అమ్మాయి చెల్లి మానసిక వ్యాధితో బాధపడుతుంది.ఆ కూలి పని డబ్బులతోనే మందులు కొనాలి. ఇప్పటికి ఆ అమ్మాయికి దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదు. అంటే మొత్తం దారిద్ర్యం ఆ కుటుంబాన్ని రౌండప్ చేసింది.అటువంటి పరిస్థితులలో చదువుకు స్వస్తి చెప్పి అమ్మతోపాటు పనికి వెళ్లడం తప్ప వేరే మార్గం లేదు. అయితే రమాదేవి చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది.అయినప్పటికీ కాలేజీ బస్సు కు రూ. 27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్ కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేదు. ఈ విషయం తెలుసుకున్న ఆ హైస్కూల్ పూర్వ విద్యార్థి దూలం శ్రీనివాస్ ఇటీవల రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. అయితే లంక గ్రామాల్లో ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే మడికి గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అత్తిలి రమేష్ దృష్టికి ఈ విద్యార్థి విషయం వెళ్ళింది. వెంటనే స్పందించి ఆ అమ్మాయి చదువు పూర్తయ్యే వరకు తాను బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన సోదరుడిని రమాదేవి ఇంటికి పంపించి చదువుకు కావాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికా నుంచి వీడియో కాల్ ద్వారా రమేష్ ఆ అమ్మాయితో మాట్లాడి ఖర్చులు సంగతి నేను చూసుకుంటాను కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకుని కుటుంబానికి అండగా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఎంతో మంచి మనస్సుతో ఆదుకునే దాత ఆశయం నెరవేరితే ఆ కుటుంబానికే కాదు ఎందరికో ఎనలేని ఆనందం కలుగుతుంది.

# ఆర్ అండ్ బి రోడ్డుకి ఇరువైపులా ఉన్న వెదురు పొంతలు సమస్య పరిష్కరించాలి

నర్సీపట్నం డిఎఫ్ఓ శామ్యూల్ ను కోరిన జనసేన నాయకులు అప్పన దొరబాబు అద్దేపల్లి గణేష్



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం నియోజకవర్గంలో నాతవరం మండలం తాండవ జంక్షన్ నుండి పెనుమకొండ రిజర్వ్ ఫారెస్ట్ కు వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న వెదురు పొంతల సమస్యను పరిష్కరించాలని నర్సీపట్నం డీఎఫ్ఓ శ్యామల్ ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన దొరబాబు, నర్సీపట్నం టౌన్ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ కోరారు. మంగళవారం డీఎఫ్ఓ కార్యాలయంలో శ్యామ్యూల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ దృష్టికి తాండవ జంక్షన్ నుండి పెనుమకొండ రిజర్వ్ ఫారెస్ట్ రోడ్డుకి ఇరువైపులా ఉన్న వెదురు పొంతల వల్ల ఆ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని తెలిపారు. ఈ సమస్యపై డిఎఫ్ఓ శామ్యూల్ కు వివరించడంతో ఆయన వెంటనే స్పందించి రెండు రోజుల్లో వెదురు పొంతల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు దొరబాబు, గణేష్ తెలిపారు అనంతరం డిఎఫ్ఓ శామ్యూల్ దు సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మారిశెట్టి రాజు, బైన మురళి, దొరబాబు, త్రినాథ్ ,తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 26 , 27 , 28 తేదీలలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్న రజక విద్యా సేవా సంక్షేమ సంఘం అధ్యక్షులు దేవలూటి శంకర్



**మార్కాపురం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర%శీ%లో పర్యటించనున్నట్లు "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %ఱ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్" ఒక ప్రకటన లో తెలిపారు. మన రజక విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు , ఉన్నత విద్య , స్కాలర్షిప్స్ , ఎడ్యుకేషన్ గైడెన్స్ , ఈ టీ సీ వంటి విషయాలు శంకర్ తో చర్చించవచ్చు అని ఆయన తెలిపారు..మన రజక ఉద్యోగ, ఉపాధ్యాయులు , రజక నాయకులు కలిసి ప్రత్యక్షంగా %ళి% డైరెక్ట్%రి% గా మాట్లాడాలనుకునేవారు నా మొబైల్ నెంబర్స్ 8096646072 / 6304330529 కి సంప్రదించవచ్చు...విద్యార్థినీ , విద్యార్థులు వాటి తల్లిదండ్రులు , విద్యాపరమైన కార్యక్రమాలు కలిసి చర్చించవచ్చు..రజక పేద విద్యార్థులు, వారీ చదువు కి సంబంధించిన అంశాల పైన నాతో సుదీర్ఘంగా చర్చించవచ్చు అని తెలిపారు.తల్లిదండ్రులు లేని పేద రజక విద్యార్థుల గురించిన విషయాలు కూడా ఆయన దృష్టికి తీసుకురావచ్చును అని ఆయన తెలిపారు..ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కళాశాలలో పదవ తరగతి , ఇంటర్మీడియట్ , డిగ్రీ, బీటెక్, ఎంబీబీఎస్ .వివిధ ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ పోటీ పరీక్షలు రాస్తున్న మన రజక అభ్యర్థులు వారికి సలహాలు సూచనల కోసం నన్ను సంప్రదించవచ్చు ఆ 3 రోజులు సంప్రదించవలసిన వేళలు : ఉదయం 8 నుండి సాయంత్రం 8 గంటల వరకు నేను హైదరాబాద్ లో అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు..

# ప్రమోషన్ ఫస్ట్ ట్రాన్స్ఫర్ నెక్స్ట్

సొంతం మండలం ముద్దు పక్క మండలం వద్దు ..

జి . వో.యన్. వో 5 నీ సవరించాలని ...

సొంత మండలాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలి ....






**(పుల్లలచెరువు జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా పుల్లల చెరువు మండలం లోని సచివాలయ ఉద్యోగులు బదిలీలలో భాగంగా తమ సమస్యలపై మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలను అందజేసిన సచివాలయం ఉద్యోగస్తులు... ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో ఈ.వో పి . ర్ డి.శ్రీనివాసరావు కి , తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కిషోర్ బాబుకి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ రేషనలైజేషన్ లో భాగంగా సచివాలయాల సంఖ్యను తగ్గించడం వలన సచివాలయ ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అలాగే సొంత మండలంలో ఉండకూడదు అనే నిబంధన ప్రభుత్వం సవరించాలని అన్నారు..బదిలీలలో భాగంగా రేషనలైజేషన్ లో రెండు మూడు సచివాలయాలను కలిపి ఒక సచివాలయంగా చేస్తున్నారని దానివలన ఉద్యోగులు మిగులు ఉంటుందని దానివల్ల నష్టపోతామని అలాగే సొంత మండలంలో ఉండకూడదు అనేది కూడా మార్పు చేయాలని కుటుంబాలను కుటుంబ సమస్యలను వదిలి వేరే మండలాలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఉంటాయని కావున ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు..

# ఏకలవ్య, గురుకులాల్లో సీట్లు పెంచాలని వినతి

రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్" కూడా కృష్ణారావు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ఏకలవ్య, గురుకుల పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు అధిక సీట్లు కేటాయించాలని రాష్ట్ర గురుకులం కార్యదర్శి గౌతమిని కలసి వినతిపత్రం అందించినట్లు రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు స్థానిక విలేకరులకు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ మంగళవారం విజయవాడలో గురుకులం కార్యదర్శి కార్యాలయంలో కలసి విద్యార్థుల సీట్లు తెంపుదాలపై వినతిపత్రం అందించమన్నారు. ఏకలవ్య గురుకులం పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడిన సీట్లు లేకపోవడంతో అనేకమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు దీనిపై గురుకులం కార్యదర్శి గౌతమి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా బిజెపి పార్టీ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు అరిమిల రాజు యువమోర్చా బిజెపి జిల్లా కార్యదర్శి పుట్టుకూరి శ్రీనుబాబు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్ కలిసిన వినతి పత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ



**జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రధాన రహదారి అయిన ఏలేశ్వరం , జె. అన్నవరం రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని, ఆ రోడ్డుపై ప్రయాణం చేయడానికి ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారని , రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే సత్య ప్రభ మంగళగిరిలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ నయీముల్లా ను కలిసి వినతి పత్రం అందజేశారు.. జె .అన్నవరం రహదారి నిర్మాణం జాప్యం కావడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకెళ్లారు.. రోడ్డు నిర్మాణం వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆమె వినతి పత్రం లో కోరారు. ధ్వంసం అయిన రోడ్డు ఫొటోలు, వివిధ పత్రికల్లో నిర్మాణ పనులు జాప్యంపై వచ్చిన వార్తలను ఎమ్మెల్యే చీఫ్ ఇంజనీర్ వారి దృష్టికి తీసుకెళ్లారు... స్పందించిన చీఫ్ ఇంజనీర్ కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు

# ఆకుల వీర్రాజుకు మాజీ ఎంపీ భరత్ పరామర్శ



**రాజమహేంద్రవరం, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** డిస్ట్రిక్ట్ సెంట్రల్ బ్యాంక్ (డిసిసిబి ) మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు, నగర ప్రముఖులు ఆకుల వీర్రాజు మాతృమూర్తి ఈశ్వరమ్మ మరణం పట్ల మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ తీవ్ర సంతాపం తెలిపారు. మాతృవియోగంలో ఉన్న వీర్రాజు నివాసానికి సోమవారం భరత్ వెళ్లి పరామర్శించారు. ఈశ్వరమ్మ చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. వీర్రాజుకి, ఇతర కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మాజీ మంత్రి సంగీత 11వ వర్ధంతి

ఘన నివాళులు అర్పించిన పెదబాబు, సుభాష్, అభిమానులు.





**ఆలమూరు, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, రాజకీయ దురంధరుడు సంగిత వెంకటరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు పూర్వ ఆలమూరు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. ఆలమూరు మండలంలోని పినపళ్ల గానుగ చెట్టు సెంటర్, కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మాజీ మంత్రి సంగిత విగ్రహానికి ఆయన కుమారుడు, సంగిత గంగరాజు (పెదబాబు), పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ ఆధ్వర్యంలో అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే మండపేట, కపిలేశ్వరపురం మండలాల్లో జరిగిన వర్ధంతి వేడుకల్లో పెదబాబు, సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండపేట బస్టాండ్ సెంటర్ లో, అంగర మెయిన్ రోడ్డు లోనున్న మాజీ మంత్రి సంగిత విగ్రహానికి పూలమాలలు వేసి అ మహనీయుడు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఆయా మండలాల్లో అభిమానులు సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి సంగిత అసువులు బాసి దశాబ్ద కాలం పూర్తయిన ఆయన పట్ల ప్రజలకున్న అభిమానం చెక్కుచెదర లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం మవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల దేశం గర్వించే విధంగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందంటూ ఆయన అభిమానులు కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, యేపూరి వీరబాబు,యనమదల శ్రీనివాస్, నామాల సుబ్బారావు , కపిలేశ్వరపురం జడ్పీటీసీ వట్టికూటి అబ్బు, జనసేన ఎంపీటీసీ పెద్దిరెడ్డి శేషారత్నం, అంగర సర్పంచ్ వాస కోటేశ్వరరావు,అంగర సొసైటీ మాజీ చైర్మన్ గుడిమెట్ల రాంబాబు, అంగర మాజీ సర్పంచ్ స్వామికాపు, జిల్లా పీఎంపీ అధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు, వంగా శ్రీనివాసరావు, యర్రంశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గౌరవ వర్ష్ వేడుకలు




**జి.మాడుగుల, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకలు భాగంగా ధర్తీ ఆభ జన్ అభియాన్ అవగాహన కార్యక్రమంలో మంగళ వరం నిర్మతి పంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లోంబోరి అప్పల రాజు ఎంపిడిఓ దేవిడ్ రాజు లు ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరిబాబు, లువ్వాసింగి వెలుగు ఏపీఎం, అంగన్వాడీ పిఓ బాలచంద్ర మణి దేవి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# రౌతులపూడి రైతు సేవా కేంద్రంలో వరి విత్తనాలు పంపిణీ



**జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండల వ్యవసాయ కార్యాలయం నందు సబ్సిడీ మీద గౌరవ ఎంపీపీ గారు చేతుల మీదగా రైతులకి వరి విత్తనాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తమరాన సత్యనారాయణ మరియు ఎక్స్ ఎంపీపీ యిసంశెట్టి భాస్కర్ బాబు మరియు పైల వేణు గోపాల్ మరియు నీటి సంఘం అధ్యక్షులు శెట్టి రమణ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ రైతులందరూ సబ్సిడీ మీద వచ్చిన వరి విత్తనాలను తీసుకోవాల్సిందిగా కోరడమైనది అదేవిధంగా ప్రధానమంత్రి పసల భీమా క్రింద ప్రతి రైతు ఎకరా వరికి 760 రూపాయలు చెల్లించినచో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం పొందగలుగుతారని వివరించడం జరిగింది అదేవిధంగా రౌతులపూడి లో ఉన్న ప్రతి రైతు సంవత్సరానికి మూడు పంటలు పండించవలసిందిగా కోరడం జరిగింది అదేవిధంగా ఈ కార్యక్రమం నందు వ్యవసాయ శాఖ సంబంధించిన సిబ్బంది కూడా పాల్గొనడం జరిగింది

# నకిలీ మద్యం కేసులో 8 మంది మఠా సభ్యులను అరెస్ట్ చేసిన ఎక్సైజ్ అధికారులు






**అల్లవరం మండలం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** కొమరగిరిపట్నంలో గ్రామంలో ఆకులు వారి వీధిలో ఒక ఇంట్లో నకిలీ మద్యం తయారు చేస్తున్న 8మంది ముఠా సభ్యులను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖఅసిస్టెంట్ కమిషనర్ రేణుక మాట్లాడుతూ ఎసి బ్లాక్ పేరుతో నకిలీ మద్యాన్ని తయారు చేసి బెల్టు షాపులకు విక్రయిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఘటనా స్థలంలో 1065 లీటర్ల నకిలీ మద్యం, 6 వేల ఖాళీ మద్యం సీసాలు, 6 వేల మూతలు, 6వేల ఏసీ బ్లాక్ లేబుల్స్, రంగు కోసం వాడే క్యారమిల్, నకిలీ మద్యం తయారీకి వినియోగించే యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. పరారీలో ఉన్న ఇద్దరు కీలక నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయన్నారు. గతంలో వీరు పుదుచ్చేరి యానాం నుండి నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని తీసుకువచ్చి ఆంధ్రాలో అమ్మిన నేర చరిత్రను కలిగి ఉన్నారన్నారు.

# రాష్ట్రస్థాయి ఎడ్ల పట్టు పోటీలలో చొప్పెల్ల గ్రామానికి చెందిన సుంకర బ్రదర్స్ కి ద్వితీయ స్థానం.



**ఆలమూరు, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా కోరుకుండ మండలం గాడాల గ్రామంలో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పట్టు ప్రదర్శన పోటీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామానికి చెందిన సుంకర నాగేశ్వరరావు బ్రదర్స్ ఎడ్లు ద్వితీయ స్థానం సాధించాయి.రెండవ ప్రైజ్ సాధించిన సుంకర నాగేశ్వరరావు,సత్తిబాబు బ్రదర్స్ ఎడ్లు 18.09 నిమిషాల్లో పట్టు ప్రదర్శనలో సత్తా చాటాయి.ఎడ్ల పోటీలలో విజయం సాధించిన సుంకర బ్రదర్స్ ని పలువురు నాయకులు,రైతులు అభినందించారు.

# లివర్ మార్పిడి ఆపరేషన్ కి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన అమలాపురం భద్రరావు లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుచున్న విషయం తెలుసుకున్న ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తక్షణమే స్పందించి లివర్ మార్పిడి ఆపరేషన్ నిమిత్తం భద్రరావు కి రూ.10 వేల రూపాయల ఆర్థిక సాయం అందించినారు.ధైర్యం కోల్పోవద్దని పేషెంట్ కి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమలాపురం నితీష్,మల్లవరపు మల్లేశ్వరరావు,పసలపూడి మెహర్ బాబా,మండ ఫణీంద్ర,పాండ్రకుల నాగ సురేష్,పాండ్రకుల అమరనాద్,పాండ్రకుల సత్యనారాయణ,పాండ్రకుల గణేష్,పాండ్రకుల శివాజీ,మండ శ్రీను,పసలపూడి వీరన్న,పసలపూడి సత్యనారాయణ,పసలపూడి రాజేంద్ర ప్రసాద్,పసలపూడి బ్రహ్మాజీరావు,మల్లవరపు సత్యనారాయణ,గంగుల బాబి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇష్ట ప్రకారమే పాఠశాల నడపాలి...!

క్షేత్రస్థాయిలో సమస్యలను పరిగణలోకి తీసుకోవాలి
జిల్లా ఆసుపత్రిలో విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
దళితుల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలి
విద్యార్థుల హక్కులను హరించరాదు
పాఠశాల కోసం విద్యార్థులు పోరాటం బాధాకరం
ప్రమాదానికి ఎవరు బాధ్యత వహిస్తారు
గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం
అందించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దత్తమహేశ్వరరావు విద్యార్థుల ఇష్ట ప్రకారమే పాఠశాల నడపాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ పార్వతీపురం మన్యం జిల్లా చైర్మన్, ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పి.ఏ.ఏ.పి)., కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్, నియోజకవర్గం ఓబీసీ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ళ గౌరీ శంకరరావు తదితరులు రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బలిజిపేట మండలంలోని పెదపెంకి ఎస్సీ వీధి పాఠశాలతో పాటు, పాలగర గ్రామంలోని గుడివాడ కొట్టిశ పాఠశాల మార్పు విషయంలో ప్రభుత్వం పునరాలోచించాలన్నారు. కొన్ని పరిస్థితుల్లో క్షేత్రస్థాయి సమస్యలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఇష్టా అయిష్టాలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. పాఠశాలల మార్పు వలన తమ పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు భయపడుతుంటే వారి మాటలు కాదని పాఠశాలలో మార్పు చేయటం సరికాదన్నారు. తక్షణమే క్షేత్రస్థాయిలో ఉన్న ఇబ్బందులను పరిగణించి వారు కోరిన చోటే పాఠశాలలో నడపాలన్నారు. తమ పిల్లల టీసీలు తీసుకునే స్థాయికి వచ్చారంటే అక్కడ పరిస్థితి తీవ్రతను తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా దళిత వీధికి చెందిన పిల్లలను బీసీ వీధి పాఠశాలకు పంపించేందుకు వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు. తమ పిల్లలు వివక్షతకు గురయ్యే అవకాశం ఉందన్న వారి ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో దళితుల మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. పాఠశాలల ప్రారంభం నుండి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం అన్యాయం అన్నారు. విద్యార్థులు కోరుకునే చోట పాఠశాల నడపకపోవడం, వారికి మధ్యాహ్న భోజనం పెట్టకపోవడం వారి హక్కులకు భంగం కలిగించినట్లే అన్నారు. ముక్కు పచ్చలారని చిన్నపిల్లలయిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పాఠశాల కోసం పోరాటం చేయటం బాధాకరమన్నారు. జిల్లాలో విద్యాశాఖ పరిస్థితి ఎప్పటికే ఆరోపణలు మూటగట్టు కుంటుందోన్నారు. ఆయా పాఠశాలల మార్పు విషయంలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి గత కొంతకాలంగా వ్యతిరేకత ఎదురవుతున్నా జిల్లా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదానికి ఎవరు జవాబుదారీ...? అని ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదంలో జరగకూడనిది ఏమైనా జరిగితే ఆ నష్టాన్ని ఎలా పూడ్చగలరని ప్రశ్నించారు. అధికారులు పెట్టే ఈ ఇబ్బందుల వల్ల, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను విడిచిపెట్టి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే ఆలోచన కల్పించడం బాధాకరమన్నారు. తక్షణమే విద్యార్థుల కోరిన చోట పాఠశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగ శివ జ్యోతి తో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. అనంతరం జిల్లా ఆస్పత్రిలో అందిస్తున్న మెనూ పరిశీలించారు. రోగులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిని మోహన్ రావు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.

# విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా



– ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల ఉన్నతికి కూటమి ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరంలో రాజమండ్రి నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మెరిట్ విద్యార్థులకు విద్యోన్నతి పేరిట నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆనంద్ రీజన్సీ పందిరి ఫంక్షన్ హాలులో అభినందనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువనేత రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఏడాదిలోనే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజమండ్రి నగర పాలక సంస్థ పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. వారిలో 126 మంది 500కు పైగా మార్కులు సాధించడం గొప్ప విషయమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కొనియాడారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులకు తమ తరుపున మంచి బహుమతి ఇవ్వాలని భావించామని, వారందరికీ నగర పాలక సంస్థ తరుపున నగరంలోని ప్రైవేటు కార్పొరేట్ కళాశాలల్లో ఉచితంగా ఇంటర్మీడియట్ చదివే అవకాశం కల్పిస్తున్నామని ఆయన ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. తాను మొదటి నుంచి చెబుతున్నట్లు భవిష్యత్తులో మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం డిమాండ్ బాగా పెరుగుతుందని, సీట్ల కోసం సిఫార్సు లెటర్లు ఇవ్వాల్సి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. నాలుగేళ్ళలో ఇది జరిగి తీరుతుందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత, విద్యార్థుల చదువు పట్ల తీసుకుంటున్న శ్రద్ధ వల్ల ఇదంతా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పదోతరగతిలో మంచి మార్కులు సాధించిన కొంతమంది విద్యార్థులకు ఇటీవల ప్రతిభ అవార్డులు ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధనతో పాటు వారి చదువు పూర్తవగానే ఉద్యోగాలు కూడా కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. విశాఖలో ఇప్పటికే టీసీఎస్ ఏర్పాటు చేస్తున్నారని, పదివేల మందికి ఉద్యోగాలు ఇస్తారని, త్వరలో కాగ్నిజెంట్ కూడా ఏర్పాటు కానుందని, దీని ద్వారా 8 వేల ఉద్యోగాలు లభిస్తాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్ర రాజధాని అమరావతితో పాటు ప్రతి జిల్లాలోను ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, వివిధ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు. తనవంతుగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నామని, తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఉచితంగా ఇప్పిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి చేరుకుటుందని, దీనికి విద్యార్థులు, యువత సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర పాలక సంస్థ అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 27 న పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాజమండ్రి పర్యటన

కనీవినీ ఎరుగని రీతిలో స్వాగత ఏర్పాట్లు
పుర వీధుల్లో గుర్రం బగ్గీలో షర్మిలను ఊరేగిస్తాం
షర్మిలచే ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ
అనంతరం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నాయకులతో సమావేశం
షర్మిల పర్యటన విజయవంతానికి తరలిరండి
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి
ఇతర పార్టీల లోని మహిళా నాయకులు షర్మిలకు సాటిరారు
కాంగ్రెస్ మాత్రమే రాష్ట్రాన్ని బాగు చేయగలదు:
కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జి శివాజీ






**రాజమహేంద్రవరం, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిల ఈనెల 27 వ తేదీన రాజమండ్రి పర్యటనను విచ్చేస్తున్నారని, ఆమె పర్యటన విజయవంతం చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు బస్సులో గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు విచ్చేసే వైఎస్ షర్మిలకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికేందుకు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. మున్సిపల్ కాలనీలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం టి.కె. అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెస్ నాయకులు షర్మిల పర్యటన విజయవంతానికి చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టి.కె. మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముద్దుబిడ్డ షర్మిలా రాష్ట్రంలో కాంగ్రెస్ కు గత వైభవాన్ని పునరుద్ధరించే సంకల్పంతో చిత్తూరు నుంచి పర్యటన ప్రారంభించారని దీనిలో భాగంగా తూర్పుగోదావరిజిల్లా పర్యటనకు రాజమండ్రి నగరానికి వస్తున్నారని ఆరోజు జరిగే కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. మధ్యాహ్నం 2 గంటలకు షర్మిల, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి పాలక్ వర్మతో కలిసి రెండు ప్రత్యేక బస్సుల్లో గోకవరం బస్టాండ్ వద్దకు చేరుకుంటారని, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తారని,అక్కడి నుంచి కారులో బయలు దేరతారని, కాన్వాయ్ ముందు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పట్టాభి శ్రీను ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు 200 బైక్ లతో ర్యాలీ నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్ ఆధ్వర్యంలో డీజె, తీన్మార్, బాణాసంచాతో దారిపొడవునా షర్మిలకు స్వాగతం పలుకుతారని ఆయన చెప్పారు. అక్కడి నుంచి సీతంపేట రాజీవ్ గాంధీ పార్కు వద్దకు చేరుకునీ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల పార్కులో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని టి.కె.చెప్పారు. గతంలో ఈ పార్కులో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని షర్మిల తండ్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆవిష్కరించారని ఆయన గుర్తు చేశారు. తర్వాత వైఎస్ షర్మిల గుర్రపుబగ్గీ ఎక్కి అక్కడి నుంచి ఊరేగింపుగా బయలుదేరి పేపరుమిల్లు గేటు ఎదుట ఉన్న శ్రీ కృష్ణసాయి కల్యాణ మండపం చేరుకుని అక్కడ జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ కో ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులతో సమావేశమై పార్టీ బలోపేతానికి అవసరమైన సలహాలు సూచనలు స్వీకరిస్తారని ఆయన చెప్పారు. ఇన్చార్జి పాలక్ వర్మ కూడా మాట్లాడతారని, అనంతరం పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలకు సన్మానం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి చెప్పారు. అనంతరం గోకవరం బస్టాండ్ వద్దకు చేరుకుని తిరిగి బస్సులో షర్మిలా వెళతారని తెలిపారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు ఆరోజు మధ్యాహ్నం సీతంపేట రాజీవ్ గాంధీ పార్కు వద్దకు తరలిరావాలని విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి కె.శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అభిమానుల్లో ఉత్సాహంనింపి పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న షర్మిల ఈనెల 9 న చిత్తూరు నుంచి రాష్ట్ర పర్యటన ప్రారంభించారని చెప్పారు. ఎంతమంది మహిళా నాయకులు ఉన్నా ప్రజాకర్షణలో షర్మిలకు ఎవరూ సాటిరారని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని నిలువరించగల శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని, ప్రతి గ్రామంలోను కాంగ్రెస్ కు నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారని అందుకే కాంగ్రెస్ బలహీనం కాదని శివాజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ఏడాది సుపరిపాలన అంటూ అట్టహాసంగా సంబరాలు చేశారని, వైసీపీ, కూటమి ప్రభుత్వం పరస్పర ఆరోపణలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. జగన్ విద్యుత్ ఒప్పందంపై అమెరికా కోర్టు సెకి ఒప్పందం వల్ల ప్రజలపై రూ.లక్షా 25 వేల కోట్లు భారం పడిందని చెప్పిన కూటమి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని శివాజీ ప్రశ్నించారు. జగన్ లిక్కర్ స్కాంపై సిట్ విచారణ జరుగుతోందని, ఎవరు అధికారంలోకి వచ్చినా దోపిడీ తప్ప రాష్ట్రాన్ని బాగు చేయడం లేదని, బనకచర్ల ప్రాజెక్టు కూటమి దోపిడీ కోసమేనని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రం బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. అందుకే కాంగ్రెస్ కు నూతన జవసత్వాలు ఇచ్చి తమను ఆదరించాలని శివాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రమే దళితులకు, అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరిగెల అరుణ కుమారి, జిల్లా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్ మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి అడుసిమిల్లి రమేష్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటి రామారావు, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడయార్, నిడదవోలు కోఆర్డినేటర్ కోరంగి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ చైర్మన్ శాఖ పుల్లారావు, నిడదవోలు పట్టణ ప్రెసిడెంట్ భద్రం దొర, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన్న మురళీకృష్ణ, కొవ్వూరు పట్టణ ప్రెసిడెంట్ బుజ్జిబాబు, బర్రె సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, దేవత సుధాకర్, కిషోర్ జైన్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పట్టాభి శ్రీను, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, టౌన్ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, సిటీ మండల ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, ఉపాధ్యక్షురాలు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఎన్.ఎస్.యు.ఐ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల, అభిమానులు పాల్గొన్నారు

## 30 సం..లుగా భక్తి భజనలతో అలరిస్తున్న శ్రీ ఆంజనేయ భక్త భజన బృందం

దుళ్ళ శ్రీ ఆంజనేయ భక్త భజన బృందం సభ్యులకు ఘనసన్మానం
ముఖ్య అతిథిగా హాజరైన రాజమండ్రి రూరల్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఆకుల శ్రీధర్



**రాజమహేంద్రవరం, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** గత యుగాల్లో జనులు కఠోర తపస్సు చేసి దైవసానిధ్యం పొందేవారు నీ అలాగే నేటి కలియుగం లో భక్తులు దైవసాన్నిధ్యం పొందాలంటే మనస్ఫూర్తిగా , భక్తి శ్రద్ధలతో దైవనామస్మరణ( భజన ) చేసినట్లయితే దైవాన్ని చేరుకోవచ్చునని పురాణాల్లో చెప్పబడిందని రాజమండ్రి రూరల్ నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఆకుల శ్రీధర్ అన్నారు. శ్రీ ఆంజనేయ స్వామి భక్త భజన బృందం భక్తి గీతలతో భక్తులను అలరిస్తోందన్నారు. కడియం మండలం దుళ్ళ గ్రామం లో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గత 30 సంవత్సరాలుగా నిరంతరాయంగా భజన భక్తి గీతాలు పాడుతున్నారు. శ్రీ ఆంజనేయ భక్త భజన బృందానికి మండలంలో ప్రజల ఆదరణ ఉందన్నారు. ఈ బృందం సభ్యులు మూడు దశాబ్దాలుగా పురాణ పురుషులు, దేవత మూర్తులను కొలుస్తూ ఎన్నో ఆధ్యాత్మిక , భక్తి పాటలను ప్రతి మంగళవారం క్రమం తప్పకుండా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో రస రమ్యంగా ఆలపిస్తున్నరన్నారు. గత సంవత్సరంలో సాధారణ ప్రచార ఎన్నికల సమయంలో భక్తి పాటలు విని దుళ్ళ గ్రామానికి చెందిన మండల బిజెపి ఉపాధ్యక్షుడు దూడల సత్యనారాయణ ను అడిగి తెలుసుకున్నట్లు శ్రీధర్ తెలిపారు. ఈ భక్తి బృందానికి సత్కార కార్యక్రమాన్ని చేయాలని అనుకున్నట్లు ఆయన తెలిపారు. ఇన్నాళ్లకు జూన్ 24 వ తేదీన వీరికి సత్కారం చేయడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. అనంతరం శ్రీ ఆంజనేయ భక్త భజన బృందం సభ్యులను పూల మాలలు, దుశ్శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. సత్కరించిన వారిలో ఆలయ అర్చకులు ముసునూరి శ్రీరామచంద్రమూర్తి, చెల్లిబోయిన వెంకట్రావు, తణుకుఆంజనేయులు, మెర్ల శ్రీను మద్ది రెడ్డి వీరవెంకట సత్యనారాయణ, ఆకాశపు కొండబాబు, అల్లక సత్యనారాయణ, మెర్ల సత్యనారాయణ, దొంతం శెట్టి సత్యనారాయణ, కంటిపూడి రాముడు, దుంపలపూడి వెంకటరమణ, యర్ర సత్య నారాయణ, సింహాద్రి సత్యనారాయణ ,చింత వెంకన్న ,లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కడియం మండల బిజెపి నాయకులు దాసరి ముత్యం, బొప్పన లోవరాజు, లలితా ప్రసాదు, చోడిశెట్టి పల్లంరాజు, నూలు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఈరోజు సరుగుడు సచివాలయం లో జన్జాతీయ గౌరవ్ వర్స్ వేడుకలు

ధర్తి ఆబ జన్ భగిదరి అభియాన్



**జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమం ఉద్దేశం ఏమిటి అంటే గిరిజన గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు ఏలా %సశీజవశ్రీ-శీజూ% చేస్తున్నారు (రోడ్లు, మంచినీరు, కరెంటు, సోలార్, పక్క ) దీనికోసం సర్చించడం జరిగింది ఈ కార్యక్రమం లో సరుగుడు సర్పంచ్ గొల్లపల్లి గంగరాజు, ఉప సర్పంచ్ బండి శివ, పంచాయతీ సెక్రటరీ రవికుమార్, సుందరకోట టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చల్ల సింహాచలం, సరుగుడుపీసా సెక్రటరీ మద్దెల గంగాధర్, సరుగుడు టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు సంకపల్లి నూకరత్నం సచివాలయం స్టాఫ్ పాల్గొని విజయవంతం చేశారు

## ఆలమూరు మండలం నుండి ట్రిపుల్ ఐటీకి తొమ్మిది ఎంపిక



**ఆలమూరు, జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ట్రిపుల్ ఐటీ విద్యను అభ్యసించేందుకు మండలంలోని మూడు జడ్పీ హైస్కూల్స్ నుంచి తొమ్మిది మంది ఎంపికయ్యారు. జిల్లా వ్యాప్తంగా 130 మంది ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా అందులో ఆలమూరుకు చెందిన బొబ్బా జయశ్రీ జడ్పీ హైస్కూల్ నుంచి రికార్డుస్థాయిలో ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. అందులో పి.రిషిత సంతోషిణి, ఎల్.లతిక,ఎల్.హారిత రథిక, ఎన్.సాయి హారిణి, వి,బిందువర్షిణి, పి.గీతా సలోమి, వి.వర్షిత ఎంపికయ్యారు. అలాగే చెముడులంక జడ్పీ హైస్కూల్ నుంచి డి.సూర్యప్రకాష్, నర్సిపూడి నుంచి ఎన్.ప్రణీత తదితరులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైన వారిలో ఉన్నారు. వీరిని ఎంపీడీఓ ఏ రాజు, మండల విద్యాశాఖాధికారులు బి.అప్పాజీ, ఎస్వీ సుబ్బరాజు, ఉపాధ్యాయ సంఘాల నేతలు అభినందించారు.

## రాజకీయాలకు విద్యార్థుల భవిష్యత్తును బలి చేయడం దారుణం.

ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర.



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దత్త మహేశ్వరరావు పార్వతిపురంబీ వైసీపీ నాయకులు రాజకీయాల కోసం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును బలిచేయడం దారుణమని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆవేదన వెలిబుచ్చారు. పార్వతీపురం నియోజకవర్గంలోని పెద్ద పెంకి ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులను ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే రాజకీయ నిరసన కార్యక్రమం కోసం తీసుకెల్లగా వారు తిరిగి వస్తూ ప్రమాదానికి గురై ఏడుగురు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారని వారిలో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండటం అత్యంత విచారకరమన్నారు రాజకీయాల్లోకి విద్యార్థులను తీసుకురావడం చట్ట విరుద్ధమని దీనికి బాధ్యులైన మాజీ ఎమ్మెల్యే తో పాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు వైసిపి నాయకులు తమ రాజకీయాల కోసం అన్ని వర్గాల ప్రజలను పావులుగా వాడుకుంటూ రాష్ట్రాన్ని రావణ కాండగా మార్చుతున్నారని విమర్శించారు. వైసిపి నాయకుల కుట్ర రాజకీయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర విజ్ఞప్తి చేశారు

## "సుపరిపాలనలో తొలి అడుగు" సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వర రావు ఈరోజు అమరావతి లో కూటమి ఏడాది పాలనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఏడాదిలో చేపట్టిన పాలనా సంస్కరణలు, అందించిన సంక్షేమం, సాధించిన అభివృద్ధి పై సమీక్ష జరిపారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గుమ్మిడి సంధ్యారాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, జాయింట్ కలెక్టర్ తో కలిసి పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి

## కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి గా. డాక్టర్. జ్యోతి బాధ్యతలు స్వీకరించారు



**గొలుగొండ జూన్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా కృష్ణాదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతన వైద్యాధికారిణిగా డాక్టర్ సీహెచ్.జ్యోతి బాధ్యతలు స్వీకరించారు.విజయనగరం జిల్లాలోని వంగర పీహెచ్సీ నుండి ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు.గతంలో ఈ కేంద్రంలో వైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ ఎన్.హరిప్రవీణ్ విశాఖపట్నంలో పీజీ ఉన్నత చదువుల కోసం వెళ్ళారు. గత మూడు నెలలుగా ఖాళీగా ఉన్న రెండో వైద్యాధికారి పోస్టును జిల్లా ఉన్నతాధికారులు భర్తీ చేయడంతో స్థానిక రోగులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నూతన వైద్యాధికారిణి నియామకంతో పీహెచ్సీలో వైద్య సేవలు మరింత మెరుగుపడతాయని స్థానికులు ఆశిస్తున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559